ఝీరాం వ్యాలీ ఘటన.. 10 మంది మావోలకు మరణశిక్ష



2లో

www.trinetnews.com

# త్రైనేత్ర తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక


సంపుటి 01 సంచిక 40 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు గురువారం సెప్టెంబర్ 17,2026 పేజీలు:12 వెల.10/-


## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశం

- 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలి: రేవంత్
- 700 ఎకరాలపై లెక్క తేల్చాలి



- 388 ఎకరాలు ప్రభుత్వ భూమేనని ఆరోపణ
- ప్రభుత్వ భూమిని పేదలకు పంచుతాం
- రూ.లక్ష కోట్ల భూ కుంభకోణం: సీఎం
- ధరణి పార్ట్--2 అక్రమాలు త్వరలో బయటపెడతాం
- భూ అక్రమాలపై ఎస్ఈటీ ఏర్పాటు
- 22ఏ సమస్యలపై హైపవర్ కమిటీ
- వారంలోపు 22ఏ మార్గదర్శకాలు
- జీవో 118 దరఖాస్తులు పరిష్కరిస్తాం
- ఎల్బీనగర్‌లో 9,500 మందికి శుభవార్త



**హైదరాబాద్:**
ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 30 రోజుల్లో విచారణ జరపాలని శాసనసభ వేదికగా తెలిపారు. 700 ఎకరాల ఫామ్‌హౌస్ కేసీఆర్‌కు ఉందో? లేదో తేల్చాలన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కేసీఆర్ ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెడతామని ప్రకటించారు. 22ఏ నిషేధిత భూముల అంశంపై అసెంబ్లీలో సీఎం మాట్లాడారు.

"సిద్దిపేటలో కేసీఆర్ కుటుంబానికి 67.5ఎకరాలు ఉంది. కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కల్వకుంట్ల కవిత కుటుంబానికి 37 ఎకరాలు, జోగినపల్లి సంతోష్‌రావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావుకు 52 ఎకరాలు, కొండల్‌రావుకు 48 ఎకరాలు ఉంది. కల్వకుంట్ల కుటుంబానికి 9 జిల్లాల్లోని 24 మండలాల్లో 31 గ్రామాల్లో 439 ఎకరాలున్నాయి. కేటీఆర్ జన్వాడ ఫామ్‌హౌస్‌పై నేనెందుకు బాంబులు వేస్తా? ఆయనేమైనా బిన్‌లాడెనా.. రోడ్డు మీద పిచ్చికుక్క కూడా కరవదు. స్టీఫెన్‌సన్‌కు ఎన్నికల ముందు నజరానా ఇచ్చారు. రూ.50 కోట్ల భూమిని రూ.1.53 కోట్లకే రెగ్యులరైజ్ చేశారు. గంగుల, ఎర్రబెల్లి, సుధీర్‌రెడ్డి 650 ఎకరాల ప్రభుత్వ భూమి కొనుగోలు చేశారు. జగదీశ్‌రెడ్డి 50 ఎకరాల ఫామ్‌హౌస్‌లో 11.5 ఎకరాల ఇనాం భూమి ఎలా వచ్చింది. పైలట్ రోహిత్‌రెడ్డి అజీజ్‌నగర్‌లో అసైన్డ్ భూమిలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. ఒక కుటుంబానికి కుష్కి పొలం 54, తరి పొలమైతే 27 ఎకరాలుండాలి. కానీ, కేసీఆర్‌కు ఉన్నది మొత్తం తరి పొలమే" అని సీఎం వివరించారు.



## దానం నాగేందర్ అనర్హత పిటిషన్ తీర్పు వాయిదా

**హైదరాబాద్:**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. తీర్పును శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్‌లో చేరారని ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ అంశంపై విచారణ చేపట్టిన స్పీకర్.. చట్టపరంగా ఆయన పార్టీ మారలేదంటూ తీర్పునిచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది.

## యూపీఐ ఛార్జీలపై రాజకీయ దుమారం

- విదేశీ ఒత్తిళ్లు లేవు: కేంద్రం
- స్వతంత్రంగానే నిర్ణయం తీసుకున్నాం
- రూ.2,000 లోపు లావాదేవీలకు ఛార్జీలు లేవు
- ఆపై నిర్దిష్ట లావాదేవీలకు 0.4% MDR
- అక్టోబర్ 15 నుంచి కొత్త ఛార్జీలు
- P2P, రూ.2,000లోపు P2వీకు MDR వర్తించదు
- యూపీఐ ట్యాక్స్: రాహుల్ గాంధీ
- అమెరికా పేమెంట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చే నిర్ణయం: కాంగ్రెస్
- యూపీఐ ఛార్జీలను వెనక్కి తీసుకోవాలి: కాంగ్రెస్




2లో

యూపీఐ లావాదేవీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మర్చంట్ డిస్కౌంట్ రేటును విధించడంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇందులో ఎలాంటి విదేశీ ఒత్తిళ్లు లేవని..

## సీఎం చెప్పిన భూముల చిట్టాపై నిజాలు తేలాలి



- అందరి భూములపై సీబీఐ విచారణ జరపాలి
- సీఎం వ్యాఖ్యల్లో వాస్తవాలు నిగ్గు తేల్చాలి
- ఎన్నికల అఫిడవిట్‌లో ఉన్నదానికంటే అదనంగా భూమి ఉంటే సరెండర్
- భూముల వివరాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి
- ప్రభుత్వ నిబంధనలకు మించి ఒక్క గజం లేదు: కవిత
- 22ఏ భూముల వ్యవహారంపై పూర్తి విచారణ కోరిన కవిత

**హైదరాబాద్:**
శాసనసభలో 22ఏ భూములపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పారని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత విమర్శించారు. సిద్ధిపేట జిల్లాలో కవిత, ఆమె భర్త పేరు మీద 37.26 ఎకరాల భూమి ఉందని అసెంబ్లీలో సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటనపై 'ఎక్స్' వేదికగా కవిత స్పందించారు. "సీఎం ఈ రోజు అసెంబ్లీలో ప్రస్తావించిన నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి సహా అందరి భూములపై సీబీఐతో విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నా. నా కుటుంబానికి ఎక్కడో భూములు ఉన్నట్టు సీఎం చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు మించి ఒక్క గజం భూమి నాకు ఎక్కువగా ఉన్నా... ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్న దానికన్నా గజం భూమి అదనంగా ఉన్నా... ప్రభుత్వానికే సరెండర్ చేస్తానని మరోమారు స్పష్టం చేస్తున్నా" అని కవిత

## 3 లక్షల ఎకరాల ప్రైవేటు భూముల వివరాలు బయటపెట్టాలి



2లో

- భూదాన్ భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలి
- 22ఏలో జరిగిన తప్పిదాలపై దర్యాప్తు అవసరం
- మంత్రులు, అధికారుల పాత్ర తేల్చాలి
- ధరణి తప్పిదాలతో ప్రజలకు నష్టం: కూనంనేని
- నిజాం కాలం భూముల వివరాలు వెలికితీయాలి
- స్థలం లేనివారికి భూములు ఇవ్వాలి
- భూపోరాటాల్లో కమ్యూనిస్టుల పాత్ర: కూనంనేని

## 34 ఏళ్ల అజ్ఞాత జీవితం తర్వాత లొంగుబాటు

- ప్రజాజీవితంలోకి మావోయిస్టు సుశీల
- నిజామాబాద్ సీపీ ఎదుట లొంగిపోయిన సుశీలరాణి
- ఛత్తీస్‌గఢ్ డివిజన్ కమిటీ సభ్యురాలు
- 1992లో అజ్ఞాతంలోకి వెళ్లిన సుశీల
- ఎన్‌కౌంటర్లలో పలుమార్లు తృటిలో తప్పిన వైనం
- 1998 కాల్పుల్లో ఛాతి, కాలికి బుల్లెట్ గాయాలు
- 2001లో భర్త రామ్మోహన్‌రావు మృతి
- రూ.5 లక్షల రివార్డు చెక్కు అందజేత

**నిజామాబాద్ అర్బన్:**
మావోయిస్ట్ ఛత్తీస్‌గఢ్ డివిజన్ కమిటీ సభ్యురాలు నక్క సుశీలరాణి సీపీ సాయిచైతన్య సమక్షంలో లొంగిపోయారు. సుమారు 34 ఏళ్ల అజ్ఞాత జీవితాన్ని గడిపిన సుశీల స్వస్థలం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్.



2లో..



2లో

## ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టండి

- సింగపూర్ కంపెనీలకు శ్రీధర్‌బాబు ఆహ్వానం
- సెమీకండక్టర్ రంగంలో భాగస్వామ్యం పెంచాలి
- ఫ్యాబ్, అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి సహకరించండి
- తెలంగాణను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- ఐటీ, ఎలక్ట్రానిక్స్, లైఫ్‌సైన్సెస్‌లో అవకాశాలు
- ఏరోస్పేస్, గ్రీన్ టెక్, రెన్యూవబుల్ ఎనర్జీపై దృష్టి
- 'తెలంగాణ రైజింగ్--2026'కు రావాలని ఆహ్వానం

**హైదరాబాద్:**
భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని కోరారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్‌కు ఉన్న సాంకేతిక, పారిశ్రామిక అనుభవాన్ని తెలంగాణతో అనుసంధానించి.. రాష్ట్రంలో ఫ్యాబ్ పరిశ్రమలతో పాటు అనుబంధ పరిశ్రమలు, సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసేలా సింగపూర్ కంపెనీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.





## సీఎం చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలు

- 22ఏపై బీఆర్ఎస్ పోరాటం అక్షర సత్యం
- 22ఏ భూముల సమస్యపై సీఎం మాటల్లోనే గందరగోళం
- 30 లక్షల ఎకరాలపై స్పష్టత ఇవ్వాలి
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- కాంగ్రెస్ అక్రమాలు బయటపడతాయనే భయంతోనే సస్పెన్షన్
- ధరణి అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నారు
- భూ భారతిలో రూ.80 లక్షల చలాన్ల స్కామ్
- 9,200కు పైగా అక్రమ లావాదేవీలు: హరీశ్‌రావు
- అసైన్డ్ భూములు పట్టాలుగా మారుతున్నాయి: ఆరోపణ

2లో

**హైదరాబాద్:**
22ఏ భూములపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.



## వివేకా హత్య కేసు నిందితులకు చుక్కెదురు

**హైదరాబాద్:**
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితులకు చుక్కెదురైంది. నిందితుల డిశ్చార్జ్ పిటిషన్లను నాంపల్లి సీబీఐ కోర్టు తిరస్కరించింది. ఏ1 గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్‌రెడ్డి, ఏ6 ఉదయ్ పిటిషన్లు తిరస్కరణకు గురయ్యాయి. వాటికి విచారణార్హత లేదని కోర్టు పేర్కొంది.




## హైకోర్టులో రిట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్:**
బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. సైఫాబాద్ పీఎస్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వో విచారణ సమయంలో దుండగులు చొరబడ్డారని మాస్కులతో వచ్చి వారిని బెదిరించారని పిటిషన్‌లో తెలిపింది. ఈ నేపథ్యంలో కోర్టు స్పందించింది. ఈ అంశమై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. కేటీఆర్ పీఏ, పీఆర్వోలకు రక్షణ కల్పించాలని తెలిపింది.

# యూపీఐ ఛార్జీలపై రాజకీయ దుమారం

మొదటిపేజీ తరువాయి

తాము స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయమని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఆర్థికంగా నిలదొక్కుకోగలిగే.. అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త విధానం వెనుక ఉన్న లక్ష్యమని పేర్కొంది. స్వయం సమృద్ధి, సమ్మిళితమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అభివృద్ధి చేయడానికే ఈ ఆలోచన చేసినట్లు తెలిపింది.

రూ.2వేల్లోపు లావాదేవీలకు ఎలాంటి ఛార్జీలూ వర్తించబోవని, ఆపైబడిన నిర్దిష్ట లావాదేవీలకు మాత్రం 0.4 శాతం ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని ఎన్‌పీసీఐ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమల్లోకి రానున్నాయని వెల్లడించింది. అలాగే, వ్యక్తుల మధ్య జరిగే నగదు లావాదేవీలు, రూ.2000లోపు వ్యాపార చెల్లింపులు ఎండీఆర్ పరిధిలోకి రావని స్పష్టంచేసింది. ఈ ఛార్జీలపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని జీరో ఎండీఆర్ పాలసీని అమెరికా పేమెంట్ కంపెనీలు ఎప్పటినుంచో వ్యతిరేకిస్తున్నాయని, ఆ కంపెనీల ఆకాంక్షలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం ఈ మార్పు చేసిందని ఆ పార్టీ దుయ్యబట్టింది.

**ఇది యూపీఐ ట్యాక్స్: రాహుల్ గాంధీ**

కాగా.. ఈ ఛార్జీలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు చేశారు. దీనిని 'యూపీఐ ట్యాక్స్' గా అభివర్ణించారు. ఈ మేరకు వీడియో సందేశం విడుదల చేశారు. అందులో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గురించి ప్రస్తావించారు. "మీరు ఏ పక్షంవైపు మొగ్గుచూపుతారని ఒకసారి ఇందిరాగాంధీకి ప్రశ్న ఎదురైంది. నేను ఎటువైపు మొగ్గుచూపను.. నిటారుగా ఉంటానని ఆమె సూటిగా బదులిచ్చారు. కానీ, మోదీజీ భిన్నమైన వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఆయన ఏ పక్షం వైపు వెళ్లకుండా.. ట్రంప్ ముందు తలవంచుతున్నారు. ప్రతి భారతీయుడిపై యూపీఐ ట్యాక్స్ విధించి, ఆ డబ్బును అమెరికాకు ఇస్తున్నారు. మోదీజీ అమెరికా ముందు తలవంచడం ఆపండి. ధైర్యం తెచ్చుకొని నిటారుగా నిల్చోండి. యూపీఐ ట్యాక్స్‌ను వెనక్కి తీసుకోండి" అని రాహుల్ విమర్శించారు.

ఇక, నోటా కు మోదీ కొత్త అర్థం చెప్పారని కాంగ్రెస్ విమర్శించింది. NOTA- Narendras Ongoing Trump Appeasement అని పేర్కొంది. ఈ దేశ వ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, మునుపటిలానే యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు లేకుండా చూడాలని డిమాండ్ చేసింది.

# 34 ఏళ్ల అజ్ఞాత జీవితం తర్వాత లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి

ఆమె తండ్రి రామకృష్ణ నిజాంషుగర్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషన్‌గా పని చేశారు. సుశీల చిన్నప్పుడే తల్లి మరణించగా, తండ్రి 2005లో గుండెపోటుతో కన్నుమూశారు.

సీపీఐ(ఎంఎల్) పీడబ్ల్యూ సెంట్రల్ ఆర్గనైజర్ రామ్మోహన్‌రావుతో హైదరాబాద్‌లో సుశీలకు పరిచయమైంది. 1990 జూలైలో వివాహం చేసుకున్న వారిద్దరూ 1992లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 2001లో నల్లమల అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో రామ్మోహన్‌రావు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో ఎక్కువ కాలం పని చేసిన సుశీల సైతం పలుమార్లు చావు అంచుల వరకు వెళ్లి బతికిపోయారు. 1998లో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా పావురాలగుట్ట ప్రాంతంలో సుశీలతోపాటు ఉన్న ఏడుగురు సభ్యుల దళం ఆశ్రయం పొందారు. రాత్రి కాపలా విధుల్లో ఉన్న దళ సభ్యుడు సోమ్లానాయక్ నిద్రిస్తున్న సభ్యుల ఆయుధాలు అన్నింటిని సేకరించి సమీపంలో దాచి పెట్టి ఏకే 47 రైఫిల్‌తో కాల్పులు జరిపాడు.

ఈ ఘటనలో సుశీలతోపాటు శాంతక్క అనే మహిళా మావోయిస్టులు గాయపడ్డారు. అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో శాంతక్క మరణించగా.. సుశీల ఛాతి, ఎడమ కాలికి బుల్లెట్ గాయాలయ్యాయి. ఆమె సమీపంలోని బండరాల మధ్య దాక్కోగా, మరుసటి రోజు సోమ్లా నాయక్ ఆమె వద్దకు వచ్చి ఏడుగురు పోలీసులు సభ్యులపై కాల్పులు జరిపారని నమ్మబలుకుతూనే బండరాయితో ఆమెపై దాడి చేశాడు. రక్తపు మడుగులో పడిపోయిన సుశీలను చూసి చనిపోయిందని భావించిన సోమ్లానాయక్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. సమీపంలోని గ్రామస్తుల సాయంతో సుశీల ప్రాణాలతో బయటపడ్డారు. 2001 మే నల్లమల అటవీ ప్రాంతంలో, 2005 జనవరిలో ఒడిస్సాలోని మల్కాన్‌గిరి జిల్లా పూజారిగూడ, 2008 జనవరిలో ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్‌లలో సుశీల పాల్గొన్నారు.

**చెక్కు అందజేత..**

సుశీల లొంగుబాటు సందర్భంగా సీపీ సాయిచైతన్య ఆమెకు సంబంధించిన కేసుల వివరాలను వెల్లడించారు. అనంతరం రూ.5 లక్షల రివార్డు చెక్కును అందజేశారు. తాత్కాలిక ఆర్థిక సహాయం కింద ప్రస్తుతం రూ.25 వేలు అందజేశారు. లొంగిపోయిన మావోయిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పునరావాస విధానానికి

## అడ్వాన్స్ టిప్ విధానం నిలిపివేయండి..

# క్యాబ్ అగ్రిగేటర్లను ఆదేశించిన కేంద్రం

క్యాబ్ బుక్ చేసుకునే ముందే డ్రైవర్‌కు టిప్ చెల్లించే విధానాన్ని నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం అగ్రిగేటర్లను ఆదేశించింది. ఈ విధానం వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తోందని.. ఇదో అన్యాయ వ్యాపార పద్ధతి అని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. రైడ్ పూర్తయిన తర్వాత టిప్ ఇవ్వడం వినియోగదారుడి ఇష్టంపై ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ముందుగా టిప్ ఇవ్వకపోతే రైడ్‌ను యాక్సెప్ట్ చేయరు అనే భావన ప్రయాణికులకు కలిగించొద్దని చెప్పారు. ఈ అంశంపై జాతీయ



వినియోగదారుల హెల్ప్‌లైన్ కు అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ర్యాపిడోపై సీసీపీఏ చర్యలు తీసుకుంది. రూ.10 లక్షల జరిమానా విధించింది. రైడ్ బుకింగ్ సమయంలో అదనంగా రూ.10, రూ.20, రూ.30 యాడ్ చేయాలని యాప్ సూచిస్తున్నట్లు గుర్తించింది. ఎక్కువ మొత్తం చెల్లిస్తే రైడ్ లభించే అవకాశం పెరుగుతుందని సందేశాలు ఇస్తున్నట్లు పేర్కొంది. రైడ్ బుకింగ్ సమయంలోనే దూరం, సమయం, ట్రాఫిక్, టోల్ వంటి వివిధ అంశాల ఆధారంగా ఛార్జీ నిర్ణయిస్తారని సీసీపీఏ తెలిపింది. ఆ తర్వాత అదే రైడ్‌కు అదనంగా చెల్లించాలని కోరడం సమర్థనీయం కాదని పేర్కొంది. ఈ విషయమై ఉబర్, ఓలాపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని నిధి ఖరే తెలిపారు.

# ఝీరాం వ్యాలీ ఘటన.. 10 మంది మావోలకు మరణశిక్ష

మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో పదమూడేళ్ల క్రితం మావోయిస్టులు జరిపిన దాడి కేసులో ఎన్ఐఏ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పది మంది మావోయిస్టులను ఇప్పటికే దోషులుగా తేల్చిన న్యాయస్థానం.. వారికి మరణశిక్ష ఖరారు చేసింది. నాటి ఘటనలో కాంగ్రెస్ కీలక నేతలు సహా 29 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దోషులుగా తేలిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు.



బస్తర్ జిల్లాలోని ఝీరాం వ్యాలీలో 2013 మే 25న కాంగ్రెస్ నిర్వహించిన పరివర్తన్ ర్యాలీని లక్ష్యంగా చేసుకొన్న మావోయిస్టులు మెరుపు దాడి చేశారు. ఆ ఘటనలో రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ దిగ్గజ నేతలు సహా 29 మంది మృతి చెందారు. నాటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నందకుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేశ్, అసెంబ్లీలో మాజీ విపక్ష నేత మహేంద్ర కర్మా, కేంద్ర మాజీ మంత్రి విద్యా చరణ్ శుక్లా, సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉదయ్ ముదియార్ తదితరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసు విచారణ సమయంలో దాదాపు 101 మంది సాక్షుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తాజాగా శిక్ష ఖరారు చేసింది.

# హెచ్ఐవీ విజృంభణ.. ఆ దేశంలో నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటన


పసిఫిక్ మహాసముద్రంలోని ఫిజీ ద్వీప దేశం.. స్నేహపూర్వక సంస్కృతి, అందమైన బీచ్‌లు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి. కానీ, ఈ దేశం ఇప్పుడు హెచ్ఐవీ వ్యాప్తితో వణికిపోతోంది. కేసుల సంఖ్య పెద్దఎత్తున పెరుగుతుండటంతో అక్కడి ప్రభుత్వం 'నేషనల్ హెచ్ఐవీ ఎమర్జెన్సీ'ని ప్రకటించింది. 10 లక్షల్లోపే జనాభా ఉన్న ఫిజీలో ప్రస్తుతం ప్రతి 60 మంది వయోజనుల్లో ఒకరు ఈ వైరస్‌తో బాధపడుతున్నట్లు అంచనా. గతేడాది జనవరిలో మొదటిసారి



హెచ్ఐవీ వ్యాప్తిని ప్రకటించిన ఫిజీ ప్రభుత్వం.. పరీక్షలను ముమ్మరం చేసింది. గతేడాది కొత్తగా 2,060 కేసులు నమోదయ్యాయని ఆరోగ్యశాఖ మంత్రి డా.అటోనియో ప్రకటించారు. ప్రతి 50 మంది గర్భిణుల్లో ఒకరికి ఈ వైరస్ సోకిందన్నారు. నవజాత శిశువులకూ ఇది వ్యాప్తి చెందుతోందని, రెండు నెలల పసికందు హెచ్‌వీఐతో బాధపడుతున్నట్లు గుర్తించామని 'సేవ్ ది చిల్డ్రన్ ఫిజీ' సంస్థ పేర్కొంది. గతేడాది 59 మంది శిశువులకు వారి తల్లుల నుంచి వైరస్ సోకిందని వెల్లడించింది. డ్రగ్స్ ఎక్కించుకునేందుకు ఒకే సిరంజీని అనేక మంది ఉపయోగించడం, అసురక్షిత లైంగిక కార్యకలాపాల వంటి కారణాలతో ఈ మహమ్మారి వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు సమాచారం. అధికారిక గణాంకాల ప్రకారం.. 2021లో 25గా ఉన్న హెచ్ఐవీ సంబంధిత మరణాల సంఖ్య.. 2025 నాటికి 117కు పెరిగింది. స్థానికంగా హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో కేవలం 39 శాతం మందికి మాత్రమే ఆ విషయం తెలుసని, నాలుగింట ఒక వంతు కంటే తక్కువ మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని యూఎన్ఎయిడ్స్ ఫిజీ ప్రతినిధి తెలిపారు.

# హూతీల దాడి.. ఖండించిన భారత్

సౌదీఅరేబియాలోని ముస్లింల పవిత్రస్థలం మక్కా సమీపంలో హూతీలు చేసిన దాడులను భారత్ ఖండించింది . ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో వీలైనంత త్వరగా శాంతిస్థాపన జరగాలని ఆకాంక్షించింది. అత్యంత పవిత్ర నగరంగా..



మక్కాతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ప్రత్యేకమైన అనుబంధం, భక్తి ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. ఇకనైనా దాడులు ఆపాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఒక డ్రోన్ మక్కా వద్ద నిషేధిత గగనతలంలోకి ప్రవేశించకముందే రాయల్ సౌదీ ఎయిర్ డిఫెన్స్ బలగాలు దానిని అడ్డుకొని, నిర్వీర్యం చేశాయని సైనిక ఉన్నతాధికారి తుర్కి అల్ మాలికి వెల్లడించారు. దాడుల నేపథ్యంలో మక్కా నగరంతోపాటు జెడ్డా, తైఫ్‌లలో హై అలర్ట్ ప్రకటించారు. మక్కా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

**త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయట పెడతాం..**

"రాష్ట్రంలో మొత్తం రూ.లక్ష కోట్ల భూ కుంభకోణం జరిగింది. భూ కుంభకోణంపై స్పెషల్ ఎంక్వయిరీ టీమ్ (ఎస్ఈటీ) ఏర్పాటు చేస్తాం. మొత్తం భూ కుంభకోణంపై నెల రోజుల్లో నిగ్గు తేలుస్తాం. ఇప్పటి వరకు చెప్పింది ధరణి పార్ట్-1 మాత్రమే. త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతాం. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఉన్నప్పుడే అన్నీ బయటపెడతాం. ఈ సారి సమావేశాలకు బీఆర్ఎస్ సభ్యులు వచ్చేలా స్పీకర్ చూడాలి. నా కళ్లలోకి చూసి మాట్లాడే ధైర్యం వాళ్లకు ఉండదు. టీజీఐఐసీ భూముల్లో జరిగిన అక్రమాలను బడ్జెట్ సెషన్‌లో బయటపెడతా. ధరణిని అడ్డు పెట్టుకొని రూ.వేల కోట్లు దోచుకున్నారు. 22ఏ సమస్యల పరిష్కారానికి హైపవర్ ఆఫీసర్స్ కమిటీ ఏర్పాటు చేస్తాం. సమస్యల పరిష్కారానికి వారంలోపు సమగ్ర గైడ్‌లైన్స్ తీసుకొస్తాం. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, డీటీసీపీ లేఔట్ల దరఖాస్తులు పరిశీలిస్తాం. పెండింగ్‌లో ఉన్న, కొత్తగా వచ్చే దరఖాస్తులను పరిష్కరిస్తాం. సమస్యల పరిష్కారానికి వారంలోపు వ్యవస్థ తీసుకొస్తాం" అని సీఎం అన్నారు. మరోవైపు ఎల్బీనగర్‌లో జీవో 118 పరిధిలో ఉన్నవారందరికీ త్వరలో శుభవార్త చెబుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో స్థలాలను రెగ్యులరైజ్ చేస్తామన్నారు. జీవో 118 కింద పెండింగ్ దరఖాస్తులు నిర్ణీత గడువులో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో 9,500 మంది బాధితులు ఉన్నారని పేర్కొన్నారు.

# ప్రైవేటు భూముల వివరాలు బయటపెట్టాలి

మొదటిపేజీ తరువాయి

కమ్యూనిస్టులు లేకుండా భూపోరాటాలు ఎక్కడా జరగలేదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. 1945 నుంచే కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్నారని చెప్పారు. ధరణిలో జరిగిన తప్పిదాలతో ప్రజలకు చాలా నష్టం జరిగిందన్నారు. 3 లక్షల ఎకరాల ప్రైవేటు భూముల వివరాలను బయటకు తీయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 22ఏ నిషేధిత భూముల అంశంపై శాసనసభలో నిర్వహించిన చర్చలో కూనంనేని మాట్లాడారు.
హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, భూదాన్ భూముల వివరాలను వెల్లడించాలన్నారు. భూదాన్ భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించే అంశాన్ని ఆలోచించాలని ప్రభుత్వానికి సూచించారు. నిజాం హయాంలో సర్ఫ్‌ఖాన్ పేరిట హైదరాబాద్‌లో ఉన్న భూములు ఇప్పుడు ఎక్కడని ప్రశ్నించారు. వాటిని బయటకు తీస్తే స్థలం లేని అందరికీ ఇవ్వొచ్చన్నారు. 22ఏ విషయంలో జరిగింది సాంకేతిక తప్పిదంగా భావిస్తున్నట్లు తెలిపారు. దీనిలో మంత్రులు, అధికారుల పాత్ర ఎంత ఉందో తేల్చాలన్నారు.

# సీఎం చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.
"కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు బయటపెడతామనే భయంతోనే మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. సభలో ప్రతిపక్షం లేకుండా, ప్రజా సమస్యలపై చర్చ లేకుండా తప్పించుకుంటున్నారు. 22ఏపై మేం చెప్పింది నిజమని.. ఇవాళ సీఎం ప్రసంగంతో తేలిపోయింది. 3లక్షల ఎకరాల సమస్య.. 30 లక్షల ఎకరాలకు పెరిగిపోయిందని సీఎం అన్నారు. 22ఏ పై గత కొంతకాలంగా బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం అక్షర సత్యం.. ఇవాళ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం శాసనసభ సాక్షిగా తేటతెల్లమైంది. కలెక్టర్లు పాత జాబితా అప్‌లోడ్ చేశారు.. కలెక్టర్లు చూసుకోకుండా 30లక్షల ఎకరాలను 22ఏలో చేర్చారని సీఎం చెబితే.. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి మాత్రం ఒక్క ఎకరం కూడా చేర్చలేదని అన్నారు. 22ఏ నుంచి సీఎం ఇల్లును రాత్రికి రాత్రి ఎలా తీశారో.. ప్రజల భూములు కూడా అలాగే తీయాలి. ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అవమానించారు.. బురదజల్లే ప్రయత్నం చేశారు. 22ఏ తప్పును సరిచేసుకోవాల్సిన పాలకులు విపక్షంపై ఎదురుదాడి చేస్తున్నారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపితే.. మాపై వ్యక్తిగతంగా ఎదురుదాడి చేస్తున్నారు. మొత్తం వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరాం.. దానిపై సమాధానం లేదు. ఎన్నికల అఫిడవిట్‌లో మేం చూపిన ఆస్తులే.. ఇప్పుడు సీఎం చెప్పారు.భూ భారతిలో రూ.80లక్షల విలువైన చలాన్ల స్కామ్ జరిగింది. ఒక్క జిల్లాలో రూ.80లక్షల చలాన్ల స్కామ్ జరిగితే .. ఎవరిపైనా చర్యలు లేవు. భూ భారతి ద్వారా ప్రజలకు తెలియకుండానే ప్రజల ఆస్తి.. మరొకరికి బదిలీ అయ్యింది. అసైన్డ్ భూములు పట్టా భూములుగా.. పట్టా భూములు అసైన్డ్ భూములుగా మారాయి. భూభారతి ద్వారా ఇప్పటికే 9,200కు పైగా అక్రమ లావాదేవీలు జరిగాయి" అని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ అండ్ ట్రేడ్ శాశ్వత కార్యదర్శి ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ హబ్'గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హై వాల్యూ ఇండస్ట్రీస్, ఆర్ అండ్ డీ, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు.
ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, గ్రీన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్ అండ్ డీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ కంపెనీలకు విస్తృత అవకాశాలున్నాయన్నాయని పేర్కొన్నారు. ఆ మేరకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని కోరారు.
రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026'లో సింగపూర్ ప్రభుత్వం, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డా.ఫ్రాన్సిస్ చోంగ్, ఇండియా డైరెక్టరేట్ డైరెక్టర్ జీన్ యీ, సౌత్ ఏషియా ఎంటర్‌ప్రైజ్ డైరెక్టర్ ఆడ్రీ టూన్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం గని కుప్పకూలి 67 మంది దుర్మరణం

సూడాన్ లో ఘోర ప్రమాదం జరిగింది. పశ్చిమ కొర్డోఫాన్ ప్రావిన్సులోని నుహుద్ పట్టణంలో బంగారు గని ఒక్కసారిగా కుప్పకూలింది. అల్-జారా గనిలో మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటి వరకు 67 మంది మృతిచెందినట్లు వైద్య బృందం, ప్రాణాలతో బయటపడినవారు తెలిపారు. ఇంకా పలువురి ఆచూకీ లభించలేదు. గని శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.
ప్రమాదం జరిగిన ప్రాంతం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (తీంట) ఆధీనంలో ఉంది. సూడాన్ సైన్యం, ఆర్ఎస్ఎఫ్ మధ్య మూడేళ్లుగా పోరు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో పరిస్థితులు క్లిష్టంగా మారాయి. కార్మికులు, స్థానిక ప్రజలు సాధారణ పారలు, గునపాలు ఉపయోగించి శిథిలాలను తొలగిస్తూ లోపల చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# సభలో చర్చ జరుగుతుందనే ప్రధాన ప్రతిపక్షం కుట్ర

**-సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** కొంతమందిని చరిత్ర ఎప్పుడూ క్షమించదని, గతంలో జరిగిన తప్పులపై సభలో చర్చ జరుగుతుందనే ప్రధాన ప్రతిపక్షం కుట్ర చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. బుధవారం శాసనసభలో 22 ఏ పై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన అంశాలు చర్చకు రావొద్దని, ఫీజు రీయింబర్స్ మెంట్, కరువుపై, కొంతమంది చేసిన క్షుద్ర పూజలు చర్చలకు వస్తాయని, సభ మొదటి రోజే కుట్ర పూరితంగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. ప్రభుత్వానికి ప్రతీ ఆడబిడ్డ సమానమే అని...
ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడాలనేదే మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సీఎం వివరించారు.



సభాపతిని గౌరవించడం సభ్యుల సంప్రదాయం అని , సభలో ప్రతీ సభ్యుడి హక్కులను కాపాడేది సభాపతి అని సీఎం అన్నారు.
గత ప్రభుత్వమే సభ నిర్వహణపై కొన్ని నిబంధనలు రూపొందించిందని, ఆ నిబంధనల మేరకే సభాపతి ఆదేశాలు ఇచ్చారని సీఎం తెలిపారు. సభాపతి ఇచ్చిన ఆదేశాలను గేట్ 3 వద్ద పోలీసులు అమలు చేశారని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ నల్ల టీషర్టు వేసుకుని వెళ్లారని ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారని... నినాదాలతో కూడిన టీషర్టులతో లోపలకి రాకూడదని లోక్ సభ స్పీకర్ ఆదేశాలిస్తే వారు పాటించేవారని...
కానీ లోక సభ స్పీకర్ పార్లమెంటులో అలాంటి నిబంధనలు విధించలేదన్నారు. శాసనసభలో ఎలాంటి నిబంధనలు ఉండాలో గత ప్రభుత్వమే రూపొందించిందని సీఎం వివరించారు. పోలీసులపై దూషించి, అర్థ నగ్న ప్రదర్శన చేసి, సభాపతిని కూడా దూషించారని..
దీనిపై సభాపతికి క్షమాపణ చెప్పి సమస్యలపై చర్చ చేస్తారని భావించి వారిని సభలోకి అనుమతించారని సీఎం చెప్పారు. కానీ విచక్షణ కోల్పోయి వ్యవహరించడం వల్లే వారిని మీరు సస్పెండ్ చేశారన్నారు.
వారు సభకు రాలేదని ప్రజా సమస్యలపై చర్చించే భాధ్యతను విస్మరించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఈ-వ్యర్థాల సమర్థవంతమైన సేకరణ, వర్గీకరణ, పారవేతపై దృష్టితో ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రచారం 6.0 ప్రారంభం

**ఢిల్లీ, సెప్టెంబర్ 16, 2026:** కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ, దాని పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు (గూఖం) అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31, 2026 వరకు నిర్వహించనున్న ప్రత్యేక ప్రచారం 6.0లో పాల్గొననున్నాయి. పరిశుభ్రత, సుస్థిరత, సమర్థవంతమైన పరిపాలన పట్ల మంత్రిత్వ శాఖ నిబద్ధతను మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ఈ-వ్యర్థాల సమర్థవంతమైన సేకరణ, వర్గీకరణ, పారవేతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.
2025 అక్టోబర్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రచారం 5.0 సందర్భంగా ఉక్కు మంత్రిత్వ శాఖ తన కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో విస్తృత కార్యక్రమాలను చేపట్టింది. పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారం, కాలం చెల్లిన ఫైళ్ల తొలగింపు, కార్యాలయ స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించడం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. ఈ చర్యలు సుస్థిర రికార్డు నిర్వహణకు, మెరుగైన సేవల అందింపుకు పునాది వేశాయి.
ప్రత్యేక ప్రచారం 5.0 అనంతరం కూడా ఆ కార్యక్రమాల స్ఫూర్తిని కొనసాగిస్తూ మంత్రిత్వ శాఖ నిరంతర చర్యలు చేపట్టింది. కాలం చెల్లిన రికార్డులను తొలగించడం, స్క్రాప్ పారవేత ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, ప్రజా ఫిర్యాదులను మరింత సమర్థవంతంగా పరిష్కరించడం వంటి చర్యలు చేపట్టారు. పరిశుభ్రత, పరిపాలనా సామర్థ్యాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలన్న మంత్రిత్వ శాఖ సంకల్పాన్ని ఈ చర్యలు ప్రతిబింబిస్తున్నాయి.
ప్రత్యేక ప్రచారం 6.0లో నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు:
ఈ-వ్యర్థాల నిర్వహణ: ఈ-వ్యర్థాల (నిర్వహణ) నిబంధనలు--2022 ప్రకారం ఈ-వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి, వర్గీకరించేలా చర్యలు చేపట్టడం.
యాంత్రిక శుభ్రత విధానాలు: కార్యాలయాలు, ఇతర సదుపాయాల్లో పరిశుభ్రత, సమర్థతను మెరుగుపరిచేందుకు ఆధునిక యాంత్రిక శుభ్రత పద్ధతుల వినియోగాన్ని విస్తరించడం.
పెండింగ్ అంశాల సకాలంలో పరిష్కారం: ప్రధానమంత్రి కార్యాలయం (గూమీ), రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంట్, వీఐపీ అంశాలకు సంబంధించిన పెండింగ్ రిఫరెన్సులను పరిష్కరించడంతో పాటు పాత ఫైళ్లు, రికార్డులను క్రమపద్ధతిలో తొలగించడం.
అవగాహన, ప్రజా భాగస్వామ్యం: పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు డిజిటల్ వేదికలు, విస్తృత ప్రచార కార్యక్రమాలను వినియోగించడం.
ఈ ప్రచారం రెండు దశల్లో నిర్వహించనున్నారు. సన్నాహక దశ సెప్టెంబర్ 15 నుంచి 30, 2026 వరకు కొనసాగుతుంది. ఈ దశలో లక్ష్యాలను గుర్తించి, కార్యక్రమాల అమలుకు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు చేస్తారు. అనంతరం అమలు దశ అక్టోబర్ 2 నుంచి 31, 2026 వరకు కొనసాగుతుంది. ఇందులో కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, కొలిచే విధమైన ఫలితాల సాధనపై దృష్టి సారించనున్నారు.
సమర్థవంతమైన, ప్రజాకేంద్రిత పరిపాలన అనే విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా పరిశుభ్రత, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సుస్థిర విధానాల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు ఉక్కు మంత్రిత్వ శాఖ తన నిబద్ధతను కొనసాగిస్తుందని పేర్కొంది.

# - ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట

**- ఈ ఏడాది అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యం**
**- ఆయిల్‌పామ్‌కు ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు**
**- ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర**
**- ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్లతో కార్యాచరణ**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్. సెప్టెంబర్ 16:** రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఉద్యాన పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాసనసభలో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.
2026--27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వివిధ పథకాల కింద అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. పండ్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటల వైపు రైతులను మళ్లించేందుకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.
ఉద్యాన పంటల సాగు విస్తరణకు అవసరమైన మొక్కలు, ఎరువులు, మల్చింగ్, షేడ్‌నెట్, ఫామ్‌పాండ్లు, శీతల గిడ్డంగులు, శాశ్వత పందిళ్లు, బిందు, తుంపర సేద్యం వంటి సదుపాయాలను నిబంధనల ప్రకారం 40 శాతం నుంచి 90 శాతం వరకు రాయితీపై అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. 2026--27లో మొక్కలు, మల్చింగ్, షేడ్‌నెట్, కోత అనంతర నిర్వహణ సదుపాయాలు, శీతల గిడ్డంగులు, ఉద్యాన యాంత్రీకరణ, శాశ్వత పందిళ్ల కోసం రూ.150 కోట్లు, బిందు, తుంపర సేద్యం కోసం రూ.243 కోట్లు, ఆయిల్‌పామ్ అభివృద్ధికి రూ.261 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు...**

రాష్ట్రంలో ప్రస్తుతం 88,282 మంది రైతులు 3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. చీవీజుూ-ఞా పథకం కింద 2021--22 నుంచి ఇప్పటివరకు 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 2023 డిసెంబర్ నుంచి 1.37 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును విస్తరించామని చెప్పారు. 2026--27 సంవత్సరానికి 85 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 29,053 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు మంత్రి వెల్లడించారు.
సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్‌కు ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణలో భాగంగా ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహిస్తోందన్నారు. రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు మొక్కలు, డ్రిప్, మొదటి నాలుగేళ్లకు ఎరువులు, అంతర పంటల సాగు తదితరాలకు కలిపి ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. ఫామ్‌పాండ్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు.

**టన్నుకు రూ.24,025 ధర...**

ఆయిల్‌పామ్ చట్టం--1993 ప్రకారం ఫ్యాక్టరీ జోన్ కేటాయించిన ప్రతి ఆయిల్‌పామ్ కంపెనీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రతి నెలా ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.



ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర ఉందన్నారు. కనీస హామీ ధర (వీఞా) ప్రకటించాల్సింది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, అయినప్పటికీ రైతులకు మరింత భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని వీఞా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని తెలిపారు.

**కొత్తగా ఆరు ఆయిల్‌పామ్ మిల్లులు...**

రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, అప్పారావుపేట, నర్మెట్టలో, గోద్రెజ్ ఆధ్వర్యంలో అంజనాపురంలో మిల్లులు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో ఆరు మిల్లుల నిర్మాణ పనులు కల్లూరుగూడెం, ఇంచెర్ల, పెద్దరాతు, రేగొండ/చిన్నపాక, యాచారం, శంకరంరెడ్డిపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదికి ఇవి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రిఫైనరీ, ఆధునిక ప్యాకేజింగ్ కేంద్రం ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. మిల్లుల ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు.

**10 వేల ఎకరాల్లో పంట ఉంటే ఫ్యాక్టరీ ఏర్పాటు...**

ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఒక ఫ్యాక్టరీ నిరంతరాయంగా పనిచేయాలంటే కనీసం 10 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట హార్వెస్టింగ్ దశకు రావాల్సి ఉంటుందని వివరించారు. ఇప్పటికే పలు ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అన్ని ఉమ్మడి జిల్లాల్లో మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.
ములుగు, భూపాలపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని, జనగామ, మహబూబాబాద్ ప్రాంతాల్లో కూడా ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్నందున అక్కడ అదనపు ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కనీసం 10--15 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరించేలా రైతులను ప్రోత్సహిస్తే అక్కడే ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

**మార్కెటింగ్, కోతుల బెడదకు పరిష్కారం...**

ఆయిల్‌పామ్‌కు మార్కెటింగ్ సమస్య ఉండదని మంత్రి తెలిపారు. పంట కొనుగోలు కోసం ప్రాసెసింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కోతుల బెడద, అడవి జంతువుల వల్ల కలిగే ఇబ్బందులు కూడా ఆయిల్‌పామ్ సాగుతో తగ్గుతాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంట ఎగుమతులకు కూడా అవకాశాలు ఉన్నాయని తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీలు, చిన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మల్చింగ్, షేడ్‌నెట్, డ్రిప్, స్ప్రింక్లర్ తదితర ఉద్యాన సదుపాయాలకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు.

**ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్ల కార్యాచరణ...**

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుని ఈ సంవత్సరం సుమారు రూ.1,000 కోట్లతో ఉద్యాన పంటల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.
ఫామ్‌పాండ్ల ఏర్పాటుకు కూడా సబ్సిడీ అందిస్తున్నామని, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఉచితంగా ఫామ్‌పాండ్లు తవ్వుకునే అవకాశం ఉందన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ పంట వరి తో పోలిస్తే తక్కువ నీరు అవసరమవుతుంది, మొక్క నాటిన తర్వాత సుమారు 40 సంవత్సరాల వరకు దిగుబడి అందించే అవకాశం ఉన్నందున రైతులు ఈ పంట వైపు దృష్టి సారించాలని మంత్రి కోరారు.

**బొప్పాయి మార్కెట్ ఏర్పాటుపై పరిశీలన...**

జుక్కల్ నియోజకవర్గంలో బొప్పాయి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కోరిన అంశంపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం అక్కడ సుమారు 36 ఎకరాల్లో మాత్రమే బొప్పాయి సాగు జరుగుతున్నందున తక్షణం ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసే అవకాశం లేదని తెలిపారు. అయితే సాగు విస్తీర్ణం పెరిగి, మార్కెట్ అవసరం ఏర్పడితే తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.
పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను కూడా సోలార్ వ్యవస్థ వైపు మళ్లించి, భవిష్యత్తులో ఉద్యాన పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు సమీప ప్రాంతాల్లో పండే ఉద్యాన పంటలను ఎగుమతి చేసే అవకాశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.
రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తరణతో రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి...

**సింగపూర్ కంపెనీలకు తెలంగాణలో విస్తృత అవకాశాలు**
**మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని కోరారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్‌కు ఉన్న సాంకేతిక, పారిశ్రామిక అనుభవాన్ని తెలంగాణతో అనుసంధానించి.. రాష్ట్రంలో ఫ్యాబ్ పరిశ్రమలతో పాటు అనుబంధ పరిశ్రమలు, సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసేలా సింగపూర్ కంపెనీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ అండ్ ట్రేడ్ శాశ్వత కార్యదర్శి ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ హబ్'గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హై వాల్యూ ఇండస్ట్రీస్, ఆర్ అండ్ డీ, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, గ్రీన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్ అండ్ డీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ కంపెనీలకు విస్తృత అవకాశాలున్నాయన్నాయని పేర్కొన్నారు. ఆ మేరకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026'లో సింగపూర్ ప్రభుత్వం, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డా.ఫ్రాన్సిస్ చోంగ్, ఇండియా డైరెక్టరేట్ డైరెక్టర్ జీన్ యీా, సౌత్ ఏషియా ఎంటర్ ప్రైజ్ డైరెక్టర్ ఆడ్రీ టూన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్-రష్యా రక్షణ సహకార బలోపేతానికి ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ రష్యా పర్యటన

**ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం, సైనిక సంబంధాల మరింత బలోపేతమే లక్ష్యం**



**ఢిల్లీ, సెప్టెంబర్ 16, 2026:** భారత సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్--జుూఞా) జనరల్ ధీరజ్ సేథ్ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు రష్యాలో అధికారికంగా పర్యటిస్తున్నారు. భారత్-రష్యా దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న రక్షణ భాగస్వామ్యాన్ని, సైనిక దళాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యం.
పర్యటనలో భాగంగా జనరల్ ధీరజ్ సేథ్‌కు రష్యాలో సాంప్రదాయ గార్డ్ ఆఫ్ ఆనర్ అందించనున్నారు. మాస్కోలోని 'టూమ్ ఆఫ్ ది అన్‌నోన్ సోల్జర్' వద్ద అమర సైనికులకు ఆయన నివాళులర్పించనున్నారు. అనంతరం రష్యన్ ల్యాండ్ ఫోర్సెస్ కమాండర్-ఇన్-చీఫ్ కల్నల్ జనరల్ ఆండ్రీ నికోలాయేవిచ్ మోర్ద్విచెవ్‌తో సమావేశమై పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా వృత్తిపరమైన సైనిక సహకారం, శిక్షణ తదితర అంశాలపై ఇరువురు చర్చలు జరపనున్నారు.
మాస్కోలోని నేషనల్ డిఫెన్స్ కంట్రోల్ సెంటర్‌ను కూడా భారత సైన్యాధిపతి సందర్శించనున్నారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులతో ఆయన సమావేశం కానున్నారు. రక్షణ పరిశ్రమ, రక్షణ సామగ్రి కొనుగోళ్ల వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న రష్యా ఉప రక్షణ మంత్రి వాసిలీ సెర్గేయేవిచ్ ఓస్మకోవ్‌తో కూడా ఆయన చర్చలు జరపనున్నారు.
ఈ సమావేశాల ద్వారా ఆధునిక సైనిక పరిణామాలపై అభిప్రాయాలను పరస్పరం పంచుకోవడంతో పాటు, భారత్-రష్యా మధ్య రక్షణ సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు.
పర్యటనలో భాగంగా జనరల్ ధీరజ్ సేథ్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను కూడా సందర్శించనున్నారు. అక్కడి మిఖైలోవ్‌స్కాయా మిలిటరీ ఆర్టిలరీ అకాడమీని సందర్శించి, అకాడమీ నాయకత్వం, అధ్యాపకులతో ఆయన సమావేశం కానున్నారు.
నిరంతర సైనిక దౌత్యం, ఇరు దేశాల సైన్యాల మధ్య ప్రత్యక్ష సంబంధాలకు భారత్, రష్యా ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోంది. ఈ సమావేశాలు భారత్-రష్యా మధ్య సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, దీర్ఘకాలిక రక్షణ సంబంధాలను మరింత దృఢపరుస్తాయని భావిస్తున్నారు.

# తెలుగులో వార్తా శైలికి అనుగుణంగా ఇలా ఉంటుంది:

- **సమగ్ర, విస్తృత స్థాయి సర్క్యులర్ ఎకానమీ పరిష్కారాలను వేగవంతం చేయాలని పిలుపుతో గాంధీనగర్‌లో ముగిసిన వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం--2026**
- **ఔజజుఖీ--2027కు అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ ఆతిథ్యం**
- **సర్క్యులర్ పరిష్కారాల కోసం క్షేత్రస్థాయిలో జరిగే భాగస్వామ్యాలే నిజమైన ప్రభావాన్ని చూపుతాయి.. సంకల్పం నుంచి కార్యాచరణ దిశగా అందరం కలిసి ముందుకు సాగాలి: గుజరాత్ పర్యావరణ శాఖ సహాయ మంత్రి ప్రవీణ్‌భాయ్ మాలి**
- **సమగ్రత, ప్రజల భాగస్వామ్యానికి ఔజజుఖీ--2026లో ప్రత్యేక ప్రాధాన్యం.. ఆచరణాత్మక భాగస్వామ్యాలు, వ్యాపార సహకారాలు, ఆవిష్కరణలు, పెట్టుబడులపై విస్తృత చర్చలు: ఫిన్లాండ్ కేబినెట్ మంత్రి సారి ముల్తాలా**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** సర్క్యులర్ ఎకానమీకి సంబంధించిన అన్ని అంశాలపై రెండు రోజులపాటు విస్తృత చర్చలు జరిపిన వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం--2026 (ఔజజుఖీ--2026) గుజరాత్‌లోని గాంధీనగర్‌లో బుధవారం ముగిసింది. ఈ సదస్సుకు 60కిపైగా దేశాల నుంచి సుమారు 2,700 మంది ప్రతినిధులు, 260 మంది వక్తలు హాజరయ్యారు. ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

ముగింపు కార్యక్రమానికి గుజరాత్ ప్రభుత్వ అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు, రవాణా శాఖ సహాయ మంత్రి ప్రవీణ్‌భాయ్ మాలి, ఫిన్లాండ్ వాతావరణ, పర్యావరణ శాఖ కేబినెట్ మంత్రి సారి ముల్తాలా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ాఌ=ా అధ్యక్షుడు అట్టే జాస్కెలైనెన్తో పాటు కేంద్ర, గుజరాత్ ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఔజజుఖీ--2026 ముఖ్యాంశాలతో రూపొందించిన ప్రత్యేక చిత్రాన్ని ప్రదర్శించడంతో పాటు ఈకోమార్క్ లోగోను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రవీణ్‌భాయ్ మాలి మాట్లాడుతూ, రెండు రోజులపాటు విభిన్న అంశాలపై అర్థవంతమైన చర్చలు నిర్వహించినందుకు ప్రతినిధులను అభినందించారు. సర్క్యులర్ పరిష్కారాల కోసం క్షేత్రస్థాయిలో ఏర్పడే భాగస్వామ్యాలే ఈ సదస్సు అసలైన ఫలితమని పేర్కొన్నారు. సంకల్పాలకే పరిమితం కాకుండా వాటిని కార్యాచరణగా మార్చేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

సర్క్యులర్ ఎకానమీ కేవలం పర్యావరణ అంశం మాత్రమే కాదని, అది ఒక ఆర్థిక అవకాశం, సామాజిక బాధ్యత, రోజువారీ జీవన విధానం, భావితరాలకు స్థిరమైన భవిష్యత్తును అందించే మార్గం అని మంత్రి పేర్కొన్నారు.

ఫిన్లాండ్ మంత్రి సారి ముల్తాలా మాట్లాడుతూ ఔజజుఖీ--2026ను విజయవంతంగా నిర్వహించిన భారతదేశాన్ని అభినందించారు. భారత్ ఈ సదస్సుకు కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. సర్క్యులర్ ఎకానమీ పర్యావరణ సమస్య మాత్రమే కాకుండా ఆర్థిక, అభివృద్ధి అవకాశంగా మారిందని ఆమె పేర్కొన్నారు.

సర్క్యులర్ ఎకానమీ ఇక భవిష్యత్తులో సాధ్యమయ్యే అంశం మాత్రమే కాదని, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉందన్నారు. ఔజజుఖీ--2026లో సమగ్రత, పరివర్తనలో ప్రజల పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఆచరణాత్మక భాగస్వామ్యాలు, వ్యాపార సహకారాలు, ఆవిష్కరణలు, సర్క్యులర్ పరిష్కారాల్లో పెట్టుబడులపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఆలోచనలు పెట్టుబడులుగా మారాలని, విజయవంతమైన ఆవిష్కరణలను వేగంగా విస్తృత స్థాయికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు.

ముగింపు సమావేశానికి నేపథ్యాన్ని వివరిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (జూజదీ) చైర్మన్ డాక్టర్ అమన్‌దీప్ గార్గ్ మాట్లాడుతూ, రెండు రోజుల సదస్సులో నాలుగు ప్లీనరీ సమావేశాలు, 16 సమాంతర సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.

సర్క్యులర్ ఎకానమీకి సంబంధించిన ఆర్థిక, సాంకేతిక, సాంకేతిక విజ్ఞాన, సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చలు జరిగాయని చెప్పారు. ఉపాధి, సమగ్రత, లింగ సమానత్వం, భవిష్యత్ సవాళ్లు, తగిన ఆర్థిక వనరుల అవసరం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలిపారు. సదస్సులో జరిగిన చర్చలను క్షేత్రస్థాయిలో సమిష్టిగా విజయవంతంగా అమలు చేయాలని అన్ని భాగస్వామ్య పక్షాలకు పిలుపునిచ్చారు.

దేశ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, వ్యాపార ఆవిష్కరణలు, పారిశ్రామిక వ్యూహాల ద్వారా సర్క్యులర్ ఎకానమీని ముందుకు తీసుకెళ్లడంలో భారతదేశ దృక్పథం, నాయకత్వాన్ని ప్లీనరీ సమావేశాలు ప్రతిబింబించాయని ఆయన పేర్కొన్నారు.

అనుకూల విధానాలు, ముడి పదార్థాల భద్రత, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, నైపుణ్యాభివృద్ధికి సమావేశాల్లో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఈ విస్తృత సూత్రాలను వివిధ వ్యర్థ ప్రవాహాలకు సంబంధించిన సమాంతర సమావేశాల ద్వారా ఆచరణాత్మక, రంగాలవారీ పరిష్కారాలుగా మలిచారని చెప్పారు.

సర్క్యులర్ పరిష్కారాలను విస్తరించడంలో నైపుణ్యాల పునరభివృద్ధి, డిజిటల్ సాంకేతికతలు, ఆర్థిక సహకారం, విలువ గొలుసు భాగస్వామ్యాలు, ప్రజల భాగస్వామ్యం కీలకమని సదస్సు స్పష్టం చేసినట్లు తెలిపారు.

ఫోరంతో పాటు నిర్వహించిన ప్రదర్శనలో 135 జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శనకర్తలు పాల్గొన్నారు. సర్క్యులర్ పరిష్కారాల క్షేత్రస్థాయి అమలు, ఎదురవుతున్న ఆచరణాత్మక సవాళ్లు, వాటి పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ ప్రదర్శన ప్రతిబింబించింది.

ఫోరంలో వెలువడిన ఆలోచనలను ఆచరణాత్మక మార్గాలుగా మలిచేందుకు వివిధ భాగస్వామ్య సంస్థలు సెప్టెంబర్ 17, 18 తేదీల్లో 80 యాక్సిలరేటర్ సెషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సంస్థాగత సమన్వయం, సామర్థ్యాభివృద్ధి, అన్ని స్థాయిల నిర్ణయ ప్రక్రియల్లో సర్క్యులర్ సూత్రాలను సమగ్రంగా అనుసంధానించడం ద్వారా సమగ్ర, విస్తృత స్థాయి సర్క్యులర్ ఎకానమీ పరిష్కారాలను వేగవంతం చేయాలని ఫోరం పిలుపునిచ్చింది.

ముగింపు కార్యక్రమంలో ాఌ=ా అంతర్జాతీయ కార్యక్రమాల డైరెక్టర్ క్రిస్టో లెహ్టోనెన్, ఔజజుఖీ--2027 నిర్వహణ బాధ్యతలను అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీకి అధికారికంగా అప్పగించడంతో కార్యక్రమం ముగిసింది.కావాలంటే దీన్ని ట్రైనెట్ న్యూస్ పేపర్ కోసం ఇంకా చిన్నగా, పంచ్ ఉన్న హెడ్డింగ్‌తో 4--5 పేరాల వార్తగా కూడా మార్చగలను.

## నిజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం జరిగిన పోరాటం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:** నిజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం జరిగిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టం. దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' (ప్రత్యక్ష పోలీసు చర్య) ద్వారా సంస్థాన ప్రజలకు మరో 13 నెలల తర్వాత విముక్తి లభించింది. ఈ చారిత్రక దినోత్సవానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరుపుకోవాలని మార్చి 12, 2024న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అంతేకాకుండా, ఈ విముక్తి చరిత్రను భద్రపరచడానికి సంస్కృతి మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా 'శ్రీఅఎవతీఖ్అశీఅష్ట్రఎవతీఘుఝు.శీతీస్త్ర' వర్చువల్ మ్యూజియాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా, సెప్టెంబర్ 17, 2026న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు.

ఈ వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా..

తెలంగాణ గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా విశిష్ట అతిథిగా.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు హాజరుకానున్నారు.

మన పూర్వీకుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం కాబట్టి ఈ చారిత్రక వేడుకలను మీడియా ప్రతినిధులు హాజరై కవర్ చేయాల్సిందిగా మనవి

శ్రీ.జి.కిషన్ రెడ్డి గారు.

బొగ్గు మరియు ఘనుల శాఖ మంత్రి.

# బీఆర్ఎస్ భూములపై బీజేపీ దండయాత్ర

- **ఆ భూముల్లో కాషాయ జెండాలు ఎగరేసి పేదలకు పంచి పెడతాం**
- **ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే బీఆర్ఎస్ భూముల చిట్టా విప్పారు**
- **అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ కు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నారా**
- **కేసీఆర్ ఫాంహౌజ్ లో సర్కార్ భూమి ఉందని తేల్చడానికి 33 నెలలు పట్టిందా?**
- **భూముల విచారణ పేరుతో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ చీకటి ఒప్పందం ఖాయం**
- **యూపీ ఎన్నికల కోసం అవసరమైన డబ్బులను బీఆర్ఎస్ సర్దడం తథ్యం**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ దోచుకున్న భూములపై బీజేపీ ఆధ్వర్యంలో దండ యాత్ర చేస్తామని ప్రకటించారు. ఆ భూముల్లో కాషాయ జెండా ఎగరేసి పేదలకు పంచి పెడతామని చెప్పారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ భూదోపిడీని సీఎం ప్రస్తావించడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. యూపీ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే అసెంబ్లీలో బీఆర్ఎస్ భూదోపిడీని ప్రస్తావించి ఆ పార్టీతో బేరసారాలకు సిద్ధమయ్యారని చెప్పారు. ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగర మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు, చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో పర్యటఇంచి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ఉత్సాహంగా నిమజ్జనోత్సవాలు జరుపుకునేలా గణేష్ నిమజ్జన ఏర్పాట్లను చేయాలని అధికారులను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...

కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాల కోసం రూ.1.5 కోట్లను కేటాయించాం. గతేడాదితో పోలిస్తే మూడింతలు ఎక్కువ నిధులు కేటాయించాం. కరీంనగర్ ను కాషాయ మయం చేస్తాం. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచుతాం. మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేస్తాం. నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా 3రోజుల ముందే నీళ్లను విడుదల చేయాలి. ప్రజల సెంటిమెంట్ తో ఆటాలాడితే సహించే ప్రసక్తే లేదు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ప్యాచ్ వర్క్ కూడా పూర్తయ్యింది. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆనందోత్సవాలతో నిమజ్జన ఉత్సవాలు జరుపుకోవాలి. హంగు అర్భాటాలతో ఉల్లాసంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తాం.

అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. బీఆర్ఎస్ కు సంబంధించి 8గురు ఎమ్మెల్యేల భూభాగోతం గురించి మాట్లాడటానికి గంట సమయం పట్టింది. మరి 90 మంది ఎమ్మెల్యేల భూభాగోతం గురించి మాట్లాడాలంటే ఎన్ని రోజులు అసెంబ్లీ నిర్వహించాలి. తెలంగాణలో 60 శాతం మంది ప్రజలకు భూముల్లేవు. 25 లక్షల కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడాని గజం జాగా కూడా లేదు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం వేల ఎకరాల భూములను దోచుకున్నారు.

పాదయాత్రలో నేను బీఆర్ఎస్ భూదోపిడీ గురించి మాట్లాడితే కేసీఆర్ నా తలను 6 ముక్కలు చేస్తానన్నారు. అయినా కేసీఆర్ మెడలు వంచి ఫాంహౌజ్ నుండి గుంజుకొచ్చి ప్రజల ముందుంచిన. బీఆర్ఎస్ నేతలు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పడానికి వెయ్యి రోజులు పట్టిందా సీఎంగారు. బీఆర్ఎస్ నేతలతో డీల్ కుదరలేదా?. ఏఐసీసీకి కట్టాల్సిన ఈఎంఐ గడువు ముంచుకొస్తుండటంతో ఒత్తిడి పెరిగిందా. అసెంబ్లీ వేదికగా వివరాలు బయటపెట్టి బీఆర్ఎస్ నేతలకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నారా?. అసెంబ్లీ సాక్షిగా సిట్ పేరుతో మీరు నియమించిన విచారణ కమిటీలు ఏమయ్యాయి?.

బేరాలు కుదరగానే సిట్ ను నీరుగార్చడం సీఎంకు అలవాటే కదా. సీఎం సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్ లా కమిటీలు మారాయి. ఈ భూములపై కూడా విచారణ పేరుతో ఇంకెన్నాళ్లు లాగుతారు. జిల్లాల కలెక్టర్లకు పూర్తి అధికారాలిస్తే... 24 గంటల్లో పూర్తి నివేదిక ఇస్తారు. 30 రోజుల గడువు పేరుతో డీల్ కుదుర్చుకోవాలనుకుంటున్నారా.

విద్యుత్ కొనుగోళ్లు, ఈ ఫార్ములా రేసు, కాళేశ్వరం, గొర్రెల స్కాంసహా కేసులన్నీ ఏమయ్యాయి?. ఫారెస్ట్ భూములను కబ్జా చేసిన వాళ్లపై చర్యలేవి. పేదలు ఫారెస్ట్ ల్యాండ్స్ లో సాగు చేస్తే నానా ఇబ్బందులు పెడతారు కదా. వందల ఎకరాల ఫారెస్ట్ భూమిని కబ్జా చేస్తే చర్యలేవి.

తెలంగాణను అభివృద్ధి చేయాలని మోదీ తాపత్రయపడుతున్నారు. అందులో భాగంగా బుల్లెట్ ట్రైన్లను మంజూరు చేస్తే... వాటికి కేటాయించిన భూములను సైతం బీఆర్ఎస్ కబ్జా చేశారు. బీఆర్ఎస్ వేల ఎకరాల భూములను దోచుకుంటే... వాళ్లతో బేరాలాడటమే మీ పనా?. కేసీఆర్ ఫాంహౌజ్ లో ప్రభుత్వ భూమి ఉందని తెలియడానికి 33 నెలలు పట్టిందా. రూ.లక్షల కోట్ల విలువైన ఆ భూములను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదులి

ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే బీఆర్ఎస్ భూముల చిట్టా విప్పారని ప్రజలకు అర్థమైంది. భూముల విచారణ పేరుతో బీఆర్ఎస్ తో చీకటి ఒప్పందం ఖాయం. యూపీ ఎన్నికల కోసం అవసరమైన డబ్బులను బీఆర్ఎస్ సర్దడం తథ్యం. బీఆర్ఎస్ దోచుకున్న భూములపై బీజేపీ దండయాత్ర చేస్తాం. ఆ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచి పెడతాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే.

సీఎం మాట చెబితేనే అది శాసనం కావాలి. కానీ బీఆర్ఎస్ తో బేరసారాల కోసం భూదోపిడీని వాడుకోవడం సిగ్గు చేటు. తెలంగాణ ప్రజలు ఛీకొడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందాలపై జనం తిరగబడే రోజులు రాబోతున్నాయి. బీజేపీ ఆధ్వర్యంలో అతి త్వరలోనే బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూములపై దండయాత్ర చేస్తాం. ఆ భూములను పేదలకు పంచిపెడతాం.

## గణేష్ నిమజ్జనం కోసం గోధుమకుంట వద్ద స్థల పరిశీలన చేసిన మున్సిపల్ చైర్పర్సన్ అధికారులు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు16(ట్రైనెట్ న్యూస్):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో బుధవారం రోజున మధ్యాహ్నం గోధుమకుంట వద్ద స్థల పరిశీలన చేసి గణేష్ విగ్రహాల నిమర్జనం ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ నుండి బారికేడ్లను, క్రేన్ మరియు లైటింగ్, ఇతర అవసరమైన వసతులను ఏర్పాట్లు చేయడం కోసం ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ వలిగొండ అంజనేయులు,సిఐ మాదాస్ శంకర్, ఆలేరు ఎస్హెచ్ఓ ఉదయ్ కిరణ్ తో చర్చించడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమర్జనం జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేయిస్తామని బీజన బాలమణి భాస్కర్ తెలిపినారు.

## తెలుగులో సహజమైన వార్తా శైలిలో ఇలా ఉంటుంది:

**అక్టోబర్ 2 నుంచి 31 వరకు 'ప్రత్యేక ప్రచారం 6'లో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చురుకైన భాగస్వామ్యం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన అనుబంధ, సబార్డినేట్ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి లి2026 అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31 వరకు నిర్వహించనున్న 'ప్రత్యేక ప్రచారం 6'లిలో చురుకుగా పాల్గొననుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛతను వ్యవస్థీకృతంగా అమలు చేయడం, పెండింగ్ అంశాలను తగ్గించడం ఈ ప్రచారం ప్రధాన లక్ష్యం.

'ప్రత్యేక ప్రచారం 6'ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. సన్నాహక దశను సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు, అమలు దశను అక్టోబర్ 2 నుంచి 31 వరకు చేపట్టనున్నారు.

ఈ ఏడాది ప్రచారంలో లి"ఈ-వ్యర్థాల సమర్థవంతమైన సేకరణ, వర్గీకరణ, పారవేత"లికు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ-వేస్ట్ (మేనేజ్‌మెంట్) రూల్స్--2022 మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఈ-వ్యర్థాల నిర్వహణ చర్యలు చేపట్టనున్నారు.

ఈ-వ్యర్థాల పారవేతతో పాటు ఎంపీల నుంచి వచ్చిన సూచనలు, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన లేఖలు, అంతర్-మంత్రిత్వ శాఖల సమాచార మార్పిడి, పార్లమెంటరీ హామీలు, ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సూచనలు, ప్రజా ఫిర్యాదులు, జూ+=ామీ పరిధిలోని ప్రజా ఫిర్యాదు అప్పీల్స్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను సకాలంలో పరిష్కరించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

స్వచ్ఛ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన అనుభవం కల్పించేందుకు ఈ ఏడాది ప్రచారంలో సేవలందించే ఫీల్డ్, అవుట్‌స్టేషన్ కార్యాలయాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు.

ఈ సందర్భంగా జూఔణ, చీదీజజ వంటి సంస్థలు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత కార్యక్రమాలు, భవనాల సుందరీకరణ, ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించేందుకు అంగీకరించాయి.కావాలంటే దీన్ని్ తీఅఅవ్ చీజుఔా పేపర్ స్టైల్‌లో మరింత ఆకర్షణీయమైన హెడ్డింగ్, సబ్‌హెడ్డింగ్‌తో కూడా తయారు చేస్తాను.

# ఆలేరులో ఘనంగా గణేష్ పూజలు

- **భక్తులకు అన్నప్రసాదం పంపిణీ**

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు 16(ట్రైనెట్ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా కొనసాగుతున్నాయి.పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు భక్తులతో సందడిగా కనిపిస్తున్నాయి. స్థానిక రైల్వే స్టేషన్ ఎదురు గల్లీలో 'వీ' యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కౌన్సిలర్ యాట శివ, పాశికంటి సంపత్, సత్య న్యూస్ రిపోర్టర్ గుండు మధుసూదన్ కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూజా కార్యక్రమాలు భక్తిభావంతో సాగాయి.పూజల అనంతరం గుండు మధుసూదన్ కుటుంబం ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు, స్థానికులు క్యూలైన్లలో నిలబడి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గణపతి పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆమె కోరారు.ఆలేరు పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథుడి ఆశీస్సులతో పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన గుండు మధుసూదన్ కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో 'వీ' యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 17,2026
www.trinetnews.com

# తక్షణమే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకోండి..

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** ప్రతిపక్ష నేత కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుప్పించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాంహౌస్ భూమిని తేల్చాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్నారు. ఏ భూమినైతే శుద్ధి చేశారో అదే భూమికి ఎస్సీలను యజమానులను చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూమి



స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సత్యం స్కాంలో ఉన్న భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందన్నారు. సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ అయ్యాయని చెప్పారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్ ఉందన్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాలను హరీశ్ రావు కుటుంబ సభ్యులు కొల్లగొట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు భయపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారని సీఎం ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి పేరు మీద ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయనే వివరాలను అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. కల్వకుంట్ల ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి, కేసీఆర్ దంపతుల పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే కేటీఆర్ పేరుపై 49.5 ఎకరాలు, శైలిమ పేరుపై 17.5 ఎకరాలు, అలేఖ్య పేరుపై 9.38 ఎకరాలు, హిమాన్షు పేరుమీద 46.3 ఎకరాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా హరీశ్ రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాలు, సంతోషరావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావు పేరుపై 52 ఎకరాలు, కొండల్‌రావు పేరుపై 48 ఎకరాల భూమి ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# వ్యక్తిగత కక్షతో యువకుడి హత్య.. ఐదుగురు అరెస్ట్..

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16 :** లాలాగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని తుకారాంగేట్ సాయినగర్‌లో జరిగిన యువకుడి హత్య కేసును లాలాగూడ పోలీసులు ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 13న రాత్రి 8.50 గంటల సమయంలో నాగేశ్ ఇంటి ఎదుట ఉన్న గణేశ్ మండపం వద్ద బురుగు కార్తీక్ (26) పై నిందితులు కత్తి, కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన కార్తీక్ ను గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజమండ్రి కార్తీక్-భానుశ్రీ ప్రేమ వివాహానికి 2023లో మృతుడు కార్తీక్ సహకరించిన విషయం నేపథ్యంలో నిందితుల కుటుంబానికి అతడిపై చాలాకాలంగా కక్ష ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో గతంలోనూ మృతుడితో నిందితులు గొడవపడి బెదిరించినట్లు పేర్కొన్నారు. ఘటనకు ముందు సాయంత్రం 6.30 గంటలకు గణేశ్ మండపం వద్ద మృతుడికి, నిందితుల కుటుంబానికి మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. అనంతరం రాత్రి కార్తీక్




స్నేహితులతో కలిసి అక్కడికి తిరిగి రావడంతో నిందితులు ఇంటి నుంచి బయటకు వచ్చి అతడిని చుట్టుముట్టినట్లు సీసీటీవీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. ఏ-2 గడ్డి ప్రవీణ్‌కుమార్ ఇంటి నుంచి కత్తి తీసుకొచ్చి ఏ-1 గడ్డి మదన్ కుమార్ కు ఇచ్చినట్లు, అతడు కార్తీక్ మెడపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఏ-2 కర్రతో దాడి చేయగా, మిగతా నిందితులు కూడా దాడిలో పాల్గొన్నట్లు వెల్లడించారు. కేసులో ఏ-1 గడ్డి మదన్‌కుమార్, ఏ-2 గడ్డి ప్రవీణ్‌కుమార్, ఏ-3 గడ్డి సాయికుమార్, ఏ-5 గడ్డి నర్సింగరావులను ఈ నెల 15న, ఏ-4 గడ్డి నాగేశ్ అలియాస్ నాగేశ్వర్ రావును 16న అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితుల నుంచి రక్తపు మరకలున్న కత్తి, వెదురు కర్ర, ఘటనాస్థలంలోని రక్తపు మరకలున్న వస్తువులు, వాహనాలు, మృతుడి దుస్తులు, ఏ-1 రక్తపు మరకలున్న టీషర్టును స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ దృశ్యాలు, నిందితుల మొబైల్ ఫోన్లను డిజిటల్ ఆధారాలుగా సేకరించారు. చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్‌రెడ్డి పర్యవేక్షణలో లాలాగూడ ఎస్ హెచ్ ఓ బి. రవి కిరణ్, ఎస్ఐలు పి. యుగంధర్, విజయ్, వారి బృందాలను ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జె. నర్సయ్య, అదనపు డీసీపీ అభినందించారు. హింస, ప్రతీకార దాడులు, రెచ్చగొట్టే సోషల్ మీడియా పోస్టులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ రక్షిత కృష్ణమూర్తి హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంనాలుగు నియోజకవర్గాలకు పాత

- **దరఖాస్తుల బదిలీకి అవకాశం**
- **హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వీపీ గౌతమ్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ అండ్ హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, (ఐఏఎస్) తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు:

ఎల్‌బీ నగర్, గోషామహల్ ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట

అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని వి.పి. గౌతమ్ సూచించారు. దరఖాస్తు బదిలీ/స్థితి పరిశీలన లింక్:

హ్ట్జుాం:ॅ/స్త్రష్ట్రవ్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ/ఏబతీవ-ర్ఫ్‌బం

అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ చేయబడుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించవద్దని వి.పి. గౌతమ్ కోరారు. అధికారిక సమాచారం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే తెలియజేయబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు హ్ట్జుాం:ॅ/స్త్రష్ట్రవ్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని. తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# పనుల పురోగతిపై పీపీఏ సంతృప్తి

**నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచన**
**పోలవరం ప్రాజెక్టు ను సందర్శించిన పీపీఏ బృందం**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ముఖ్య కార్యనిర్వహణాధికారి సంజీవ్ వోహ్రా నేతృత్వంలోని బృందం బుధవారం పరిశీలించింది. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1,2 ల్లో జరుగుతున్న వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బృందం.. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేసేందుకు వేగం పెంచాలని సూచించింది. పీపీఏ సభ్య కార్యదర్శి రఘురామ్, జలవనరుల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ కె. నరసింహమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ పి. రామచంద్రరావు తదితరులు బృందంలో ఉన్నారు. నిర్మాణ ప్రాంతంలో వివిధ విభాగాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సంస్థ ఏంఈఐఎల్ , జలవనరుల శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు.

**సమన్వయంతో సమస్యలకు పరిష్కారం**



ప్రాజెక్టు పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పీపీఏ దృష్టికి తీసుకురావాలని అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులకు వారు సూచించారు. అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం కోసం పీపీఏతో సంప్రదిస్తూ సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పనుల వేగానికి ఆటంకం కలిగించే అంశాలను ముందుగానే గుర్తించి పరిష్కరించుకోవాలని సూచించారు.

జలవనరుల శాఖ ఈఈలు కే బాలకృష్ణ, బి దామోదర్, డి శ్రీనివాస్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్ ) జనరల్ మేనేజర్ ఎ. గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి తదితరులు పీపీఏ బృందానికి ప్రాజెక్టులో జరుగుతున్న పనుల పురోగతిని వివరించారు. ఆయా నిర్మాణ ప్రాంతాల్లో జరుగుతున్న పనులు, వాటి ప్రస్తుత స్థితి, మున్ముందు చేపట్టాల్సిన పనులపై వివరాలు అందించారు.

**సీఎస్ఎంఆర్ఎస్ బృందం పరిశీలన**

పీపీఏ బృందంతో కలిసి, అనంతరం విడిగా సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్) నిపుణుల బృందం కూడా ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించింది. గ్యాప్ 1,2 లలో పీ పీ ఏ తో పాటు సీఎస్ఎంఆర్ఎస్ బృందం నిపుణులు హరేంద్ర ప్రకాశ్, దీపముద్ర నాయక్, శాస్త్రవేత్త గౌరవ్ పాండే తదితరులు పర్యటించారు. ప్రాజెక్టులో మట్టి, రాయి నాణ్యత, తేమ శాతం పరిశీలించారు . గురువారం కూడా వీరు పరీక్షలు నిర్వహించనున్నారు. జలవనరుల శాఖ నాణ్యత విభాగం డీఈలు శివప్రసాద్, మల్లికార్జున, ఎంఈఐఎల్ నాణ్యత నియంత్రణ విభాగం డిప్యూటీ జనరల్ మేనేజర్ శంకరయ్య ఈ బృందం వెంట ఉన్నారు.

# తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధం

- **వెల్లడించిన సింగపూర్ ప్రతినిధులు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య-పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధనవాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ భేటీ**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు వెల్లడించారు. బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య-పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధనవాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా

మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. రివర్ ఫ్రంట్



అభివృద్ధితో పాటు, నైట్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎం పేర్కొన్నారు.

హైదరాబాద్ ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దుతున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే హార్వార్డ్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించినట్లు సీఎం వెల్లడించారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతోపాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని

సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా ప్రభుత్వం సహకరిస్తుందన్న సీఎం ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబరులో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్-జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన..



**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** గణేష్ ఉత్సవాల్లో పౌర బాధ్యతను భాగస్వామ్యం చేస్తూ మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ గణేష్ మండపాల వద్ద 'గణేష్ సురక్ష సంకల్ప్-2026'లో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాచారం స్టేషన్ పరిధిలోని గోకుల్ నగర్ లోని గోకుల్ నగర్ యూత్ కమిటీ వద్ద బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ వెంకట రమణ హాజరయ్యారు. సీఐ కె. ధనుంజయ గౌడ్, డీఐ వరుణ్ కాంత్ రెడ్డి, ఎస్ఐ ఫ్రాన్సిస్, ఈగల్ ఫోర్స్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజలతో మాట్లాడి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వ్యసన నివారణ, యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేసి, మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు.

# డా. వలిగొండ నరసింహకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అభినందనలు..



**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:** ఉస్మానియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా సాధించిన డా. వలిగొండ నరసింహను పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ప్రత్యేకంగా అభినందించారు..ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సామాజిక స్పృహతో విద్యార్థి నాయకులు చేపట్టే పరిశోధనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మాదిగ, దళిత, బహుజన విద్యార్థి ఉద్యమాల నేపథ్యం నుంచి వచ్చిన డా. వలిగొండ నరసింహ ఉన్నత విద్యలో రాణించి పరిశోధనా రంగంలో డాక్టరేట్ సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యతో పాటు సామాజిక అంశాలపై పరిశోధనలు కొనసాగించడం ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# సంగారెడ్డి జిల్లా పెద్దకంజర్ల గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆరుగురు విద్యార్థుల మృతి ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 16:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామ శివారులో గణేష్ నిమజ్జనం సందర్భంగా శిరీష చారిటబుల్ ట్రస్టుకు చెందిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థుల మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు, ఘటనకు సంబంధించిన పరిస్థితులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు, పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా పిల్లలు, విద్యార్థులు నీటిలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదకరమైన లోతైన ప్రాంతాలను గుర్తించి ప్రజలు అక్కడికి వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రేపటి వరకు మాత్రమే పింఛన్లకు దరఖాస్తుకు తుదిగడువు...



మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ బుధవారం కోరారు. ప్రభుత్వం పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఉంటే...దానిని 18వ తేదీ వరకు పొడిగించినందున, ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హత కలిగిన వారు తమకు సమీపంలోని స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణతో పాటు ఈ--కేవైసీ ప్రక్రియకు కూడా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం సంబంధిత దరఖాస్తుదారులకు రసీదు పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ అవకాశం కోల్పోకుండా సంబంధిత సిబ్బంది ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. పింఛను పొందేందుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సెప్టెంబర్ 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం కల్పించిన గడువు పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఇమ్రాన్ విజ్ఞప్తి చేశారు.

## సమ్మెబాటలో గ్రామ రెవిన్యూ సహాయకులు...



మండలంలోని గ్రామ రెవిన్యూ సహాయకులు తమ కోర్కెలను తీర్చాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం సమ్మెబాట పట్టారు. గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్ నాయకత్వాన ఈ సమ్మెను చేపట్టామని వీఆర్ఏలు తెలిపారు. తమ గౌరవ వేతనాన్ని రూ.10,500నుంచి రూ.21వేలకు పెంచాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా జీఓ నెంబర్ 13, సీనియార్టీ ప్రకారం ఇంటర్ విద్యార్హతతో పదోన్నతులు కల్పించాలని కోరారు. వద్ధాప్యంలో ఉన్న వీఆర్ఏల స్థానే వారి వారసులకు ఆ పదవుల్లో స్థానం కల్పించాలన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు. నామినీగా పని చేస్తున్న వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.

## పరిశుభ్రతతో ప్రజలకు ఆరోగ్యం...



మండలంలోని గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛపదం వలన పరిశుభ్రత ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి దోహదపడుతుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని కౌతవరంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛపదం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో స్వచ్ఛపదంపై గ్రామ పంచాయతి కార్యదర్శుల పని తీరును ఆయన పరిశీలించారు. మొక్కలను నాటిన ఆయన స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. మండలంలో ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛపదం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శి బలగం వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర పరిశీలన...



మండలంలోని పోలిమెట్లలోని పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. మండలంలోని ముసాయిదా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా తెలియజేయాలని ఎంపీడీఓ ఇమ్రాన్ గ్రామస్తులను ఆయన కోరారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి రఘు, సిబ్బంది ఉన్నారు.

## ఇంజినీరింగ్ అధ్యాపకులకు ఘనంగా సన్మానం...

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ అధ్యాపకులకు సామూహికంగా ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కల్యాణపు నవాబు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, టిడిపి మండల అధ్యక్షులు పోలవరం వెంకటరావు, ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు పి విశ్వేశ్వరరావు, ఈదా కొండయ్య, మూల్పూరి సుధ, గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు ఉచిత వైద్య శిబిరం






**హైదరాబాద్ , త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 16.**
జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో బాలికల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఫలక్ నుమా, ఖాద్రి చమన్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉన్న రెయిన్ బో ఫౌండేషన్ ఇండియా, బాలికల హోమ్ లో జరిగిన వైద్య శిబిరాన్ని జనహిత సేవా ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ ఎస్. నర్సింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరై శిబిరం ప్రారంభించారు. బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 250 మందికి బాలికలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ ఒంటినొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజ్ లను చూపించారు. రెయిన్ బో హోమ్ ప్రతినిధులు సుజాత, సాజిదా, సావిత్రి, సంధ్య, పుష్ప, జ్యోతి, జనహిత క్యాంపు కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## తెలుగు వర్సిటీ లో సగం ధరలతో పుస్తక ప్రదర్శన



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో గల 'తరతరాల తెలుగు జాతి మ్యూజియం'లో భారీ రాయితీ తో పుస్తక ప్రదర్శన ను మంగళవారం వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు ప్రారంభించారు .ఈ ప్రదర్శనను సెప్టెంబర్ 15, 2026 నుంచి అక్టోబర్ 3, 2026 వరకు అన్ని పనిదినాల్లో సందర్శించవచ్చు.ప్రదర్శనలో పుస్తక ప్రియులను ఆకట్టుకునేలా వివిధ రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. పుస్తకాలపై 50 శాతం వరకు ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు సాహిత్యాభిమానులు, విద్యార్థులు, పుస్తక ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ కోరుతున్నారు.

## బంగారు కుటుంబాలకు ఆరోగ్య అవగాహన సమావేశం...



మండలంలోని వేమవరం గ్రామ సచివాలయంలో పీ4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేమవరం సచివాలయంలో బంగారు కుటుంబాల ఆరోగ్య అవగాహన సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హెల్త్ విజిటర్ ప్రభావతి, ఏఎన్‌ఎమ్ ప్రతిమ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా వర్కర్లు మౌనిక, అంగన్‌వాడీ టీచర్ నవిత, బంగారు మిత్ర దుర్గా భవాని హాజరయ్యారు. ఈ సమావేశంలో 8 బంగారు కుటుంబాలు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. పోషకాహారం మరియు సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. పిల్లలు, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాలానుగుణంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆరోగ్య అవగాహన సమావేశం ద్వారా బంగారు కుటుంబాలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించేలా ప్రోత్సహించడం జరిగింది.

# విద్యార్థులు మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పెద్దకంజర్ల గ్రామంలో వినాయక నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

## స్మార్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నియామకం






**నియామకం పత్రాలు అందచేసిన బి స్మార్ట్ రాష్ట్ర వర్క్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు16(త్రినెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం రోజు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులుగా నోముల బసవ రెడ్డి,జిల్లా అధ్యక్షులుగా కొండూరి మల్లేష్ గౌడ్,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా తీగల జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏ.కీర్తి, కోశాధికారిగా ప్యారి బేగం లకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతొ సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలంధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిస్మార్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, దశరథ,బి స్మార్ట్ మండల అధ్యక్షులు, వివిధ పాఠశాల కరస్పాండెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు 05(ఐదోవ) వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రజల మనిషి రాజన్న



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు 16(త్రినెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంత ప్రజల అవసరాలు సౌకర్యం కోసం చౌటుప్పలలో మున్సిఫ్ కోర్ట్ ఏర్పాటులో ప్రారంభంలో వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉన్నతాధికారులను ఒప్పించి మున్సిపల్ నిధులుతో పాటు వ్యక్తిగత ఏర్పాట్లు చేసిన ప్రజల మనిషి మన వెన్ రెడ్డి రాజన్న.నేటికి కోర్ట్ ప్రారంభమయి 5 ఏళ్లు పూర్తయిన సందర్భంగా న్యాయవాదులు పరిధిలోని ప్రజలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులు త్రికాల మనోజ్ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు.

**హైదరాబాద్ త్రినెట్ న్యూస్ సెప్టెంబరు 16:**



రాంగోపాల్ పేట డివిజన్ కు చెందిన. కాంగ్రెస్ నాయకులు త్రికాల మనోజ్ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. మనోజ్ తండ్రి పాండరి ఇటీవల మరణించగా, బుధవారం బేగంపేట ప్యాలెస్ లో కుటుంబ సభ్యులు దశదిన కర్మను నిర్వహించారు. ఈ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై పాండరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మనోజ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో బేగంపేట డివిజన్ కు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టి. శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, అడ్డు తదితరులు ఉన్నారు.

# తక్షణమే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకోండి..



**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:

ప్రతిపక్ష నేత కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుప్పించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాంహౌస్ భూమిని తేల్చాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్నారు. ఏ భూమినైతే శుద్ధి చేశారో అదే భూమికి ఎస్సీలను యజమానులను చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సత్యం స్కాంలో ఉన్న భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందన్నారు. సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ అయ్యాయని చెప్పారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్ ఉందన్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాలను హరీశ్ రావు కుటుంబ సభ్యులు కొల్లగొట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు భయపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారని సీఎం ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి పేరు మీద ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయనే వివరాలను అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. కల్వకుంట్ల ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి, కేసీఆర్ దంపతుల పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే కేటీఆర్ పేరుపై 49.5 ఎకరాలు, శైలిమ పేరుపై 17.5 ఎకరాలు, అలేఖ్య పేరుపై 9.38 ఎకరాలు, హిమాన్ష పేరుమీద 46.3 ఎకరాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా హరీశ్ రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాలు, సంతోష్‌రావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావు పేరుపై 52 ఎకరాలు, కొండల్‌రావు పేరుపై 48 ఎకరాల భూమి ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## "అచ్చమ్మకుంట తండా గ్రామంలో లో పశువైద్యశాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం": యం. ధారు నాయక్, రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు



పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన అచ్చమ్మకుంట తండాలో పశు వైద్యశాల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అచ్చమ్మకుంట తండా ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. పశుసంపదనే అనేక కుటుంబాల ఆర్థిక జీవనానికి ప్రధాన ఆధారంగా ఉన్న నేపథ్యంలో, మారుమూల గిరిజన ప్రాంతంలోపశువైద్యశాల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పశుపోషకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్అధ్యక్షులు యం. ధారు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఆయనప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అచ్చమ్మకుంట తండా, పరిసర గ్రామాల్లో వేలాది పశువులు ఉండగా, అక్కడి గిరిజన, గిరిజనేతర కుటుంబాలకు పశు పోషణజీవనోపాధికి ప్రధాన ఆధారంగా కొనసాగుతోంది. పశువుల సంరక్షణ, సకాలంలో వైద్యసేవలు అందించడం, పశు సంపదనుకాపాడుకోవడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని అచ్చమ్మకుంట తండాలో పశు వైద్యశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంనిర్ణయించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వ అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సుస్థిరతమైన మరియుసమతుల్యమైన అభివృద్ధితో పాటు మరియు పశుసంక్షేమము పట్ల నిబద్ధతో కలిగి ఉండి, ఆంధ్రప్రదేశ్ విజన్ ఏ 2047లో భాగంగారాష్ట్ర ప్రభుత్వము సమగ్రమైన, పారదర్శకవంతమైన, సంక్షేమంతో కూడిన పాలనను ప్రజలకు అందిస్తుందని యం. ధారు నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా పశు వైద్యశాల ఏర్పాటుకు దోహదపడినటువంటి జిల్లా మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ గారికి,నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయలు గారికి, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీజూలకంటి బ్రహ్మారెడ్డి గారికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## పేదల వెన్నంటే మెయిల్ క్రిష్ణారెడ్డి సేవలు...





మండలంలోని పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి వెన్నంటే ఉంటున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడుకు చెందిన పురమా దుర్గకు రూ.37వేలతో జీవనోపాధిగా హోటల్ యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన దత్తాడ లీలా శివప్రసాద్‌కు రూ.49వేల విలువైన జిరాక్స్ మిషన్, జనరల్ స్టోర్ యూనిట్‌ను అందించారు. అలాగే శేరీ దగ్గుమిల్లికి చెందిన బుద్దుల నాగలక్ష్మికి గొర్రెల పెంపెకం యూనిట్ నిమిత్తం రూ.62,832ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, మాజీ ఉప సర్పంచి గరికిపాటి రాంబాబు, టీడీపీ గ్రామాధ్యక్షుడు పామర్తి సత్తిబాబు, వ్యాపార వేత్త తోట ప్రసన్నాంజనేయులు, మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. మెయిల్ సంస్థ అందిస్తున్న జీవనోపాధి సహకారంతో అర్హులైన కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కలుగుతోందని కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తెలిపారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## రాజకీయ నేతలతో పోలింగ్ కేంద్రాలపై సమావేశం...



మండలంలో జెడ్పీటీసీ/ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై సమావేశాన్ని బుధవారం మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులతో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాలు మరియు నిబంధనల మేరకు రూపొందించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను సమావేశంలో పరిశీలించడం జరిగిందని, సంబంధిత అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా తెలియజేయాలని ఎంపీడీఓ ఇమ్రాన్ సూచించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోటప్రోలు నాగు, ఆ పార్టీ గుడ్లవల్లేరు మండల యువజనాధ్యక్షుడు గుదే రవి టీడీపీ గుడ్లవల్లేరు అధ్యక్షుడు వల్లభనేని రంగబాబు, టీడీపీ నాయకుడు చిట్టి బొమ్మ వీర్రాజు, జనసేన నేతలు తోట చిన్నారి, అడపా బాబి, ఈ.ఓ.పి.ఆర్.డి. జి.ఎస్.ఎస్.అంజనాదేవి పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి



**మాచవరం పీహెచ్‌సీ ఎదుట బంధువుల ఆందోళన**

పల్నాడు జిల్లా మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ నవజాత శిశువు ప్రాణాలు కోల్పోయిందంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన కొమ్ము మహిమకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే మాచవరం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ సమయంలో ఆసుపత్రిలో డ్యూటీ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, అక్కడే ఉన్న ఆయానే ప్రసవం చేసిందని వారు తెలిపారు. పుట్టిన కొద్దిసేపటికే మగ శిశువు మృతి చెందడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లోపించడం వల్లే పసికందు కన్నుమూశాడని బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉరుములు ,పిడుగులతో కురిసిన వర్షానికి, పిడుగుల శబ్ద భయానికి...ఆగిన గుండెలు..

**•పల్నాడు జిల్లా లో వేరు వేరు గ్రామాల్లో ఇద్దరు మృతి**



పల్నాడు జిల్లాలో పిడుగుల ధాటికి ఇద్దరు వృద్ధ మహిళలు మృతి చెందిన విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. నరసరావుపేట మండలంలోని వేర్వేరు గ్రామాల్లో ఈ దుర్ఘటనలు జరిగాయి. వివరాల్లోకి వెళితే.. శనివారం రాత్రి నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తల్లపనేని నాగమ్మ (63) పిడుగుపాటుకు సంభవించిన భారీ శబ్దానికి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ వెంటనే ఆమె గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు.

అలాగే సమీపంలోని లక్ష్మీపురం గ్రామంలో మేకల వెంకాయమ్మ (60) కూడా పిడుగుల గర్జనకు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో ఆమెకు గుండెపోటు రావడంతో ప్రాణాలు విడిచారు. పిడుగుల ధాటికి వెలువడిన భారీ శబ్దాల కారణంగానే తమ వారు మరణించారని మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## ఈ నెల 21న నియోజకవర్గ స్థాయి ప్రజా దర్బార్..!

**•రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష**



ఈనెల 21, సోమవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మీడియాకు తెలిపారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రెవెన్యూ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెహ్రూనగర్ బోటు మీద ఉన్న వి.వి.ఎన్ గార్డెన్స్ నందు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, తదితర అన్ని శాఖల జిల్లా, నియోజకవర్గ స్థాయి ఉన్నతాధికారులు ప్రజా గ్రీవెన్స్ లో పాల్గొంటారని, అందుకు తగినట్లు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ, ఇతర సమస్యలను అర్జీల రూపంలో అందించి, పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, హోసింగ్ ఏఈ మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజున మహా అన్నదాన కార్యక్రమం : గణేష్ ఉత్సవ కమిటీ



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో టూ టౌన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం కోలాట ప్రదర్శన నిర్వహించారు. గత 18 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కమిటీ వారు తెలిపారు. కోలాట ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది. రానున్న మూడు రోజులు మరిన్ని ప్రదర్శనలు ఉంటాయని, చివర రోజున మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని కమిటీ వారు తెలియజేశారు.

## సీనియర్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ లో విద్యార్థునుల ప్రతిభ






విజయపురిసౌత్:ఈ నెల 12 నుంచి 13 వరకు పిఠాపురం లోని మూలపేట గ్రామంలో రాష్ట్ర స్థాయి లో జరిగిన అసోసియేషన్ సీనియర్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ గేమ్ పోటీల్లో స్థానిక డా.బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు.రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని సత్తా చాటారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థునులు పాల్గొని ట్రోఫీని దక్కించుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ వాణి రాణి అభినందించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో విద్యార్థినులు సత్తా చాటి అంబేద్కర్ గురుకుల పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గర్వనీయం అన్నారు.

# ఆగస్టులో ఎగుమతుల జోరు

## 5 నెలల కనిష్టానికి వాణిజ్య లోటు



### వస్తు ఎగుమతులు

ఆగస్టులో దేశ వస్తు ఎగుమతులు **26.12%** పెరిగి **$43.81 బిలియన్** (రూ.4.16 లక్షల కోట్లు)కు చేరాయి.

పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు ఇందుకు నిండగా నిలిచాయి.

2022 జూన్ తర్వాత (30.12% వృద్ధి) ఒక నెలలో ఎగుమతులు ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి.

### దిగుమతుల వివరాలు

ఆగస్టులో దిగుమతులు **1.41%** పెరిగి **$70.76 బిలియన్** నమోదయ్యాయి.

పసిడి దిగుమతులు తగ్గడంతో.. వాణిజ్య లోటు 5 నెలల కనిష్టమైన **$26.86 బిలియన్** (రూ.2.55 లక్షల కోట్లు)కు తగ్గింది.

### పసిడి దిగుమతుల్లో క్షీణత

2025 ఆగస్టులో **$5.4 బిలియన్** ఉన్న పసిడి దిగుమతులు, గత నెలతో పోలిస్తే **57.7%** తగ్గి **$2.3 బిలియన్** కు పరిమితమయ్యాయి.

### ఏప్రిల్ – ఆగస్టు (2025)లో పరిస్థితి

ఎగుమతులు **17.85%** పెరిగి **$215.91** బిలియన్

దిగుమతులు **18.21%** పెరిగి **$363** బిలియన్

వాణిజ్య లోటు **$123.88** బిలియన్ నుండి **$147.09** బిలియన్‌కు పెరిగింది.

### ఎగుమతుల వృద్ధికి ప్రధాన కారణాలు

- ఇంజనీరింగ్ వస్తువులు
- పెట్రోలియం ఉత్పత్తులు
- రసాయనాలు
- జౌళి రంగాలు



### కరెంట్ ఖాతా లోటు (CAD)

ప్రధానంగా వస్తు వాణిజ్య లోటు పెరిగడం వల్ల మన దేశ కరెంట్ ఖాతా లోటు (CAD) 2025 జులైలో ఉన్న **3.2** బిలియన్ డాలర్ల నుండి, **2026** జులైలో **7 బిలియన్** డాలర్లకు పెరిగిందని ఆర్‌బీఐ తెలిసింది.



# యూఎస్ ఫెడ్ మీటింగ్ వేళ.. లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి . యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశ ఫలితాలకు ముందు చమురు ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం.. మార్కెట్‌కు కలిసొచ్చింది. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు రాణించడంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది.

సెన్సెక్స్ ఉదయం 74,249.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,003.82) లాభాల్లో ప్రారంభమైంది. రోజులో చాలా వరకు లాభాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 74,505.86 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 332.63 పాయింట్ల లాభంతో 74,336.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 99 పాయింట్లు పెరిగి 23,217.60 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.95గా ఉంది.

కేంద్ర క్యాబినెట్ గుడ్‌న్యూస్.. జూఖీ వేతన పరిమితి పెంపు

సెన్సెక్స్ 30లో ఐటీసీ, ఎస్‌బీఐ, యాక్సిస్‌బ్యాంక్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 107.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్స్ ధర 4,342.99 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# యూపీఐ ఎండీఆర్‌పై 18 శాతం జీఎస్టీ



దిల్లీ: యూపీఐ లావాదేవీలకు సంబంధించి పెద్ద వ్యాపారులకు ఎండీఆర్‌తో పాటు మరో భారం కూడా పడనుంది. రూ.2,000కు మించి జరిపే యూపీఐ చెల్లింపులపై వర్తించే మర్చంట్ డిస్కౌంట్ రేటుపై వ్యాపారులు 18 శాతం జీఎస్టీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. అయితే వారు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను పొందడం ద్వారా మొత్తం పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చని పన్ను నిపుణులు చెబుతున్నారు.

వ్యక్తులు రూ.2వేలు పైబడి వ్యాపారులకు చేసే యూపీఐ చెల్లింపులపై అక్టోబర్ 15 నుంచి 0.4 శాతం ఎండీఆర్ అమల్లోకి రానుంది. గరిష్ఠ పరిమితిని రూ.300గా కేంద్రం నిర్ణయించింది. రైల్వే, టెలికాం, బీమా, పెట్రోల్ బంకుల్లో ఫ్లాట్ రేటు రూ.5గా నిర్ణయించారు. ప్రతిపాదిత విధానం ప్రకారం చెల్లింపు సేవలు వినియోగించుకున్నందుకు గానూ ఎండీఆర్ భారాన్ని వ్యాపారులే భరించాల్సి ఉంటుంది. దీనికి 18 శాతం జీఎస్టీ కూడా వర్తిస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు.

ఎండీఆర్‌పై 18 శాతం జీఎస్టీ విధించడం వల్ల ఏటా రూ.3,500 నుంచి రూ.4వేల కోట్ల ఆదాయం సమకూరనుందని ఏఎంఆర్‌జీ గ్లోబల్ మేనేజింగ్ పార్ట్‌నర్ రజత్ మోహన్ వెల్లడించారు. అయితే, ఈ రుసుములను భరించే నమోదిత వ్యాపారులు చెల్లించిన జీఎస్టీపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకోవడం ద్వారా పన్ను భారం తగ్గించుకోవచ్చని చెప్పారు. లావాదేవీ విలువతో సంబంధం లేకుండా 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేటుపై మాత్రమే 18 శాతం జీఎస్టీ వర్తిస్తుందని మరో పన్ను నిపుణుడు శివకుమార్ రమ్జీ తెలిపారు. జీఎస్టీ పరిధిలో ఉన్న వారు ఐటీసీ ద్వారా మినహాయింపు ఈ భారం తగ్గించుకోవచ్చని, జీఎస్టీ వెలుపల ఉన్న వ్యాపారులు మాత్రం ఎండీఆర్ ఛార్జీలతో పాటు దానిపై జీఎస్టీ భారమూ భరించాల్సి ఉంటుందని తెలిపారు.

యూపీఐపై ఛార్జీల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గే ఉద్దేశమేదీ లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక పునరాలోచన చేసే అవకాశమే లేదని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు స్పష్టంచేశారు. యూపీఐని మరింత బలోపేతం చేసే ఉద్దేశంతోనే ఎండీఆర్ ఛార్జీల విధానాన్ని కేంద్రం తీసుకొచ్చిందని తెలిపారు. ఎండీఆర్ ఛార్జీలపై విపక్ష పార్టీలు, ట్రేడర్ల నుంచి వ్యతిరేకత వస్తున్న వేళ ప్రభుత్వం నుంచి ఈ స్పందన వెలువడింది.

త్రినేట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
సినిమా
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 17,2026
www.trinetnews.com

## ఈ నెల 18న హీరో కిరణ్ అబ్బవరం సమర్పణలో కేప ప్రొడక్షన్స్, పౌర్ణమి ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఇంట్రెస్టింగ్ మూవీ "హతః" టీజర్ రిలీజ్



పౌర్ణమి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ తో కలిసి హీరో కిరణ్ అబ్బవరం తన కేప ప్రొడక్షన్స్ లో నిర్మిస్తున్న సినిమా "హతః". ఈ చిత్రాన్ని కిరణ్ అబ్బవరం సమర్పణలో శివశంకర నాయుడు. వై నిర్మిస్తున్నారు. అనుష్ గోరక్ దర్శకత్వం వహిస్తున్నారు. "హతః" సినిమాలో కుష్లు, రెహమాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టుస్వామి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా టీజర్ అనౌన్స్ మెంట్ చేశారు.

ఈ నెల 18న "హతః" సినిమా టీజర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్ తో ఈ మూవీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో సినిమా టీజర్ పై మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. "హతః" సినిమామాలో కొత్త తరహా కథను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయబోతున్నారు అనే ఇంప్రెషన్ మూవీ లవర్స్ లో ఏర్పడుతోంది.

నటీనటులు - రెహమాన్, కుష్లు, తనూజ పుట్టుస్వామి, నమ్రిత.ఎంవీ, తదితరులు

టెక్నీషియన్స్
పబ్లిసిటీ డిజైన్ - అనంత్ కంచెర్ల
కాస్ట్యూమ్ డిజైనర్ - మేఘన గుమ్మడి
ఆర్ట్ డైరెక్టర్ - మక్కెన విజయ్ కుమార్, జీమోన్
వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ - జునైద్ ఉల్లా, హైకా స్టూడియోస్
అసోసియేట్ ప్రొడ్యూసర్ - రితికేష్ గోరక్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - అల్లు బాలకృష్ణ
లైన్ ప్రొడ్యూసర్ - వెంకట్ రాహుల్
ఎడిటర్ - అఖిల్ చక్రవర్తి
మ్యూజిక్ - జేసిన్ జార్జ్
కో ప్రొడ్యూసర్స్ - వినీల సాహిత్య, కుష్లు
బ్యానర్స్ - కేప ప్రొడక్షన్స్, పౌర్ణమి ఎంటర్ టైన్ మెంట్స్
ప్రొడ్యూసర్స్ - కిరణ్ అబ్బవరం, శివశంకర నాయుడు. వై
స్క్రిప్ట్, డీవోపీ, డైరెక్షన్ - అనుష్ గోరక్
పీఆర్ఓ - సురేష్ (ఎస్ కే మీడియా)

## హిట్ మెషిన్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్ న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్' నుంచి సెకండ్ సాంగ్ 'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ రిలీజ్







**- అక్టోబర్ 9న సినిమా భారీ విడుదల**

అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న ఈ మూవీకి గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 9న సినిమా రిలీజ్ అవుతుంది. టినుఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళ్వీ మల్హోత్రా, కశ్యప్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

మేఘాలయా రాష్ట్రంలో పూర్తిగా చిత్రీకరణను జరుపుకున్న తొలి దక్షిణాది సినిమా ఇదే కావటం విశేషం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, రీసెంట్‌గా రిలీజైన 'ఆజా మేరీ జాని' సాంగ్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'వెవెలా ఊహలే చూపినా..'ను రిలీజ్ చేశారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ఈ పాటను విడుదల చేసి చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు.

'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ నేపథ్యం విషయానికి వస్తే..తమకు కావాల్సిన ఓ అరుదైన బాక్స్ కోసం విలన్ గ్యాంగ్ వెతుకుతుంటుంది. అది హీరో, హీరోయిన్ దగ్గర ఉందని వారు భావిస్తుంటారు. అదే సమయంలో వాళ్లు విలన్స్ కంటపడతారు. మరోవైపు హీరో చేతిలో గన్ ఉంటుంది..అది ఊహించని రీతిలో పేలుతుంది. దీంతో హీరోహీరోయిన్లపై గ్యాంగ్ రివర్స్ ఫైరింగ్ స్టార్ట్ చేస్తారు. ఈ నేపథ్యంలో రెట్రో స్టైల్లో 'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ ప్లే అవుతుంటుంది.

ఈ సాంగ్‌ను కిట్టు విస్సాప్రగడ రాయగా..శ్రీ సాగర్ పాడారు. పాటను మళ్లీ మళ్లీ వినాలనిపించేలా డిఫరెంట్ బ్యాక్ డ్రాప్, మ్యూజిక్‌తో ఆసాంతం ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా..

చిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ "ఇప్పటి వరకు రిలీజైన మా బా బా బ్లాక్ షీప్ మూవీ టీజర్, అజా మేరీ జాని సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు 'వెవెలా ఊహలే చూపినా..' అనే సాంగ్‌ను మీ ముందుకు తీసుకొస్తున్నాం. డిఫరెంట్ స్టైల్లో సాగే పాట ఇది. ఈ సాంగ్‌ను రిలీజ్ చేసిన మా అనిల్ రావిపూడిగారికి థాంక్స్. సినిమాను అక్టోబర్ 9న రిలీజ్ చేస్తున్నాం. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఫైనల్ స్టేజ్‌లో ఉన్నాయి. మేఘాలయాలోనే పూర్తి సినిమాను కంప్లీట్ చేశాం. అక్కడే మొత్తం సినిమా షూటింగ్‌ను పూర్తి చేసుకున్న తొలి సౌత్ మూవీ ఇదే. ముఖ్యంగా చిరపుంజి వంటి అద్భుతమైన లొకేషన్స్‌లోనూ చిత్రీకరించాం. పక్కా ప్లానింగ్‌తో సినిమాను కంప్లీట్ చేశాం. మా డైరెక్టర్ గుణి, నటీనటులు, సాంకేతిక నిపుణులు సహా ఎంటైర్ టీమ్ సహకారంతో ఇది సాధ్యమైంది" అన్నారు.

నటీనటులు :
టిను ఆనంద్, ఉపేంద్ర , జార్జ్ మరియన్, అక్షయ్, కార్తికేయ, అభినవ్, శుభలేఖ సుధాకర్, హర్ష, కిషోర్ కృష్ణ, విస్మయశ్రీ, మాళవి, సమృద్ధి, విష్ణు ఓయ్, కశ్యప్, రాజా రవీంద్ర, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అనీష్ కురివిల్లా, కాదంబరి కిరణ్ తదితరులు

సాంకేతిక బృందం :
బ్యానర్ : చిత్రాలయం స్టూడియోస్
నిర్మాత : వేణు దోనేపూడి
సహ నిర్మాత: కొండల్ జిన్నా
దర్శకత్వం : గుణి మంచికంటి
క్రియేటివ్ ప్రొడ్యూసర్: శవేత దోనేపూడి
సంగీతం : స్టీఫెన్, ఆనంద్
ఆర్ట్ : సాహి సురేష్
ఎడిటింగ్ : విజయ్ ముక్తవరపు
కెమెరామెన్ : అజయ్ అబ్రహం జార్జ్
కో డైటరెక్టర్ : కిషోర్ కృష్ణ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వైశాఖ్ నాయర్, శ్రీద దోనేపూడి
కాస్ట్యూమ్స్ : ప్రియాంక శ్రీనివాస్
కొరియోగ్రఫీ : జెడి. మాస్టర్
యాక్షన్స్ : వింగ్ చున్ అంజి

## 'కాగితం పడవలు' చాలా ప్యాషన్‌తో తీసిన సినిమా. నా వంతుగా వెయ్యి టికెట్లు కొంటాను. ఇలాంటి మంచి సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్



వర్ధన్, కృష్ణప్రియ హీరో హీరోయిన్లుగా ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ లవ్‌స్టోరీ 'కాగితం పడవలు'. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, ు. =. ప్రసాద్ రెడ్డి, వెంకట్రాజుల, గాయత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సెప్టెంబర్ 18న ఈ చిత్రం ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ వేడుకకు రావడానికి కారణం డైరెక్టర్ తుకారాం. 'ఫలక్‌నుమా దాస్' అసిస్టెంట్ డైరెక్టర్స్ కావాలని కాస్టింగ్ కాల్ పెట్టాను. అప్పుడు వచ్చిన డైరెక్టర్ తుకారాం. తనకి ఇష్టమైన సినిమా 'ఒసేయ్ రాములమ్మ' అని చెప్పాడు. నిజంగా అలాంటి ఆన్సర్ నేను ఎవరి దగ్గర వినలేదు. తర్వాత కొంతకాలం పని చేశాక తను సొంతగా డైరెక్టర్ చేసుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టాడని నాకు అర్థమై, తన ప్రయత్నాలు చేసుకోమని పంపించాను. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మా జర్నీ కొనసాగుతుంది. నా సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ ఏది రిలీజ్ అయినా మొదట తన నుంచే కాల్ వస్తుంది. తను చాలా మొండివాడు. ఈ సినిమా టైటిల్ డిజైన్‌లో కూడా తన పట్టుదల కనిపిస్తుంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఈ సినిమాని ఇక్కడి వరకు తీసుకొచ్చాడు. అలాగే తనకి సపోర్ట్ చేసిన నిర్మాతలకు కూడా ధన్యవాదాలు. సినిమా చేయడానికి చాలా ప్యాషన్ కావాలి. అలాంటి ప్యాషన్ ఉన్న నిర్మాతలు దొరకడం నిజంగా చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి నిర్మాతలు గెలవాలని కోరుకుంటున్నాను. నాకు అయినంత సపోర్ట్ ఈ సినిమాకి చేయాలని ఉంది. ఇలాంటి టీమ్‌కి అందరం కలిసి సపోర్ట్ చేయాలి. నా వంతుగా మొదటి రోజు వెయ్యి టికెట్లు కొని అందరికీ పంచుతాను. వర్ధన్, కృష్ణప్రియ, అందరూ కూడా చాలా ప్యాషన్‌తో పనిచేశారు అనిపిస్తోంది. మ్యూజిక్ చాలా బాగుంటుంది. అందుకే ు-ూవతీఅవం వాళ్లు తీసుకున్నారు. కచ్చితంగా మీరందరూ గెలవాలి. మీ అందరికీ మంచి జరుగుతుందని కోరుకుంటున్నాను.

హీరో వర్ధన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వక్ అన్న ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి ఎన్నోసార్లు ఎన్నో అడ్డంకులు వచ్చాయి. అడ్డంకులన్నిటినీ ప్రొడ్యూసర్లు అధిగమించారు. ఈరోజు ఎక్కడ వరకు వచ్చి ఈ వేడుక చేస్తున్నామంటే, దీనికి ప్రధాన కారణం మా నిర్మాతలు. ఈ సినిమా ఎమోషనల్‌గా నాకు చాలా కనెక్ట్ అయింది. నటీనటులందరికీ, టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ. సెప్టెంబర్ 18న అందరూ ఈ సినిమాని థియేటర్‌లో చూస్తారని కోరుకుంటున్నాను.

ప్రొడ్యూసర్ కీర్తన మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సెప్టెంబర్ 18న సినిమా ఆడియన్స్ ముందుకు వస్తుంది. అందరికీ నచ్చుతుంది. తప్పకుండా చూస్తారని భావిస్తున్నాను. విశ్వక్ గారు రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. డైరెక్టర్ గారు చాలా అద్భుతమైన సినిమా తీశారు. కచ్చితంగా మీరు అందరూ వెళ్లి థియేటర్‌లో చూడండి. మీ అందరికీ నచ్చుతుంది.

డైరెక్టర్ తుకారాం మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వక్ అన్న నమ్మిన వారి వెంట నిలబడతారు. దానికి ఉదాహరణ ఇదే. నాకు ఎప్పుడూ సపోర్ట్ చేస్తుంటారు. 'ఈ నగరానికి ఏమైంది' రిలీజ్ కాక ముందు నుంచి విశ్వక్ తెలుసు. మా నిర్మాతలు లేకపోతే మేము ఇక్కడ వరకు వచ్చేవాళ్లం కాదు. ప్రతి అడుగులో సపోర్ట్ చేశారు. ఇది నాకు చాలా పెద్ద ఎమోషనల్ జర్నీ. నరేష్ గారు ఇండస్ట్రీకి పరిచయం చేసే బాధ్యతను తీసుకున్నారు. ఆయన సపోర్ట్‌ని నేను మర్చిపోలేను. కృష్ణప్రియ ఈ సినిమాకి చాలా సపోర్ట్ చేసింది. వర్ధన్ చాలా కమిట్మెంట్ ఉన్న యాక్టర్. తను బలంగా నిలబడ్డాడు కాబట్టే ఈ సినిమా ఇక్కడికి వచ్చింది. అలాగే మా టీంలో పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాకి బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. ఈ మ్యూజిక్ కోసం మీరు మరొకసారి సినిమా చూస్తారు. అందరికీ పేరుపేరునా థాంక్స్.

నానాజీ మాట్లాడుతూ.. విశ్వక్ సేన్ గారితో 'పాగల్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలు చేశానా. రెండిట్లో ఆయన నన్ను చితక్కొట్టారు. ఆయన ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. తుకారాం గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

వేదవ్యాస్ మాట్లాడుతూ.. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన విశ్వక్ అన్నకి థాంక్యూ. మాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి, నిర్మాతలకు ధన్యవాదాలు. 'కాగితం పడవలు' ప్యూర్ రా అండ్ రస్టిక్ లవ్ స్టోరీ. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

హీరోయిన్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వక్ సేన్ గారికి ధన్యవాదాలు. మా సినిమా సెప్టెంబర్ 18న రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ వెళ్లి థియేటర్‌లో చూస్తారని కోరుకుంటున్నాను.

నిర్మాత అంజనప్ప మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వక్ సేన్ గారికి కృతజ్ఞతలు. చాలా కష్టపడి ఈ సినిమా చేశాం. కథ చాలా అద్భుతంగా ఉంటుంది. తప్పకుండా మీరందరూ థియేటర్‌లో చూసి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

నటీనటులు: వర్ధన్, కృష్ణప్రియ
రచన ు దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాం
నిర్మాతలు: కీర్తన నరేష్, ు. =. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప
సంగీతం :ాూ×ూ.నౌఫల్ రాజా
డీవోపీ: రుద్రసాయి
ఎడిటర్: జెస్విన్ ప్రభు
కాస్ట్యూమ్స్: కిరణ్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందు
సాహిత్యం: రెహమాన్
పీఆర్వో: తేజస్వి సజ్జా

## ప్రసాద్ ల్యాబ్‌లో వైభవంగా 'నీ నానుండి దూరంగా' గ్రాండ్ సాంగ్ లాంచ్





మీవీ ప్రొడక్షన్ నిర్మాణంలో రూపొందిన 'నీ నానుండి దూరంగా' సాంగ్ లాంచ్ కార్యక్రమం ఇటివలే హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో వైభవం గాజరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల, ప్రముఖ నటుడు వికాస్ వశిష్ఠ ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

'నీ నానుండి దూరంగా' సాంగ్ ను జ్ఞానానంద దర్శకత్వంలో రూపొందించారు .చిత్రానికి రామ్‌చరణ్ మాటూరి సంగీతాన్ని అందించారు. ప్రేమ, భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ తెరకెక్కిన ఈ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది.

ఈ సాంగులో హీరోగా అభిరామ్ పాత్రలో గిరిధర్ నటిస్తుండగా, హీరోయిన్‌గా జానకి పాత్రలో మధు కనిపించనున్నారు.

గ్రాండ్ సాంగ్ లాంచ్ సందర్భంగా సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. చిత్ర బృందానికి తమ అభినందనలు తెలియజేశారు.

: నీ నానుండి దూరంగా సాంగ్
నిర్మాణ సంస్థ: మీవీ ప్రొడక్షన్స్
క్రియేటెడ్ బై: జ్ఞానానంద
సంగీతం: రామ్‌చరణ్ మాటూరి
హీరో: గిరిధర్
హీరోయిన్: మధు --

## ఏ నిమిషానికి ఏమి జరుగునో' చిత్రం నుంచి 'ఏదో బాగుందే..' పాటను విడుదల చేసిన హీరో శ్రీవిష్ణు

రాజు వెడ్స్ రాంబాయ్ చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న అఖిల్ రాజ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఏ నిమిషానికి ఏమి జరుగునో'. ఒక విభిన్నమైన సస్పెన్స్ థ్రిల్లర్ రూపొందిస్తున్న ఈ సినిమాలో రతిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సాయితేజ దర్శకుడు. లక్కీ మీడియా, కేడీ అండ్ కో బ్యానర్స్‌పై బెక్కెం వేణుగోపాల్, దీవెల శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణనంతర పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.కాగా ఈ చిత్రం నుంచి కృష్ణకాంత్ రచించిన ఏదో బాగుందే అనే లిరికల్ వీడియోను ప్రముఖ యువ కథానాయకుడు శ్రీవిష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు మాట్లాడుతూ " సాంగ్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. విజువల్స్ బాగున్నాయి. సాంగ్ అందరికి నచ్చుతుంది. సంగీత దర్శకుడు శశాంక్ మంచి ట్యూన్ అందించాడు. ఈ సినిమా టైటిల్‌తో సహా అన్ని ఫ్రెష్‌గా ఉన్నాయి. టైమ్ లూప్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించారని తెలిసింది. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. తప్పకుండా ఈ సినిమా విజయం సాధించి ఈ సినిమాకు పనిచేసిన అందరికి మంచి పేరు తీసుకరావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

అఖిల్ రాజ్, రతిక, షైనింగ్ ఫణి, రాజేష్ ఉల్లి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్: శశాంక్ తిరుపతి, కో ప్రొడ్యూసర్: ఠాగూర్, నితీష్, నిఖిల్, డీవోపీ: రవికిరణ్ బోయడపు, నిర్మాతలు: బెక్కెం వేణుగోపాల్, దీవెల శ్రీనివాసరావు, రచన-దర్శకత్వం: సాయితేజ.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
ఆరోగ్యం
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 17,2026
www.trinetnews.com

# రోజూ వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మంచిదేనా?




ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించాలంటే రోజూ వ్యాయామం చేయడం ఎంతో అవసరం. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండటానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

నేటి బిజీ జీవితంలో ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకు రోజూ వ్యాయామం చేయడం మంచి అలవాటు. ఇది శరీరాన్ని దృఢంగా ఉంచడమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. అందుకే.. రోజూ కనీసం కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆనందంగా ఉండేలా చేస్తుంది**

వ్యాయామం చేయడం వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్లు విడుదలవుతాయి. దీంతో మనసు ప్రశాంతంగా ఉండి, ఉత్సాహం పెరుగుతుంది.

**బరువును నియంత్రిస్తుంది**

రోజూ వ్యాయామం చేస్తే శరీరంలో ఉన్న అదనపు కేలరీలు ఖర్చవుతాయి. దీంతో బరువు నియంత్రణలో ఉండటమే కాకుండా, స్థూలకాయం సమస్య కూడా తగ్గుతుంది.

**వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి కూడా రక్షణ లభిస్తుంది.

**మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది**

ఒత్తిడి, ఆందోళనతో బాధపడుతున్నవారికి వ్యాయామం మంచి పరిష్కారం. రోజూ అరగంట నడక కూడా మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.

**శక్తిని పెంచుతుంది**

వ్యాయామం కండరాలను బలపరచి శరీరానికి కావాల్సిన శక్తిని పెంచుతుంది. దీంతో రోజంతా చురుకుగా ఉండగలుగుతారు.

**నిద్రను మెరుగుపరుస్తుంది**

నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి వ్యాయామం ఎంతో ఉపయోగకరం. ఇది త్వరగా నిద్రపోవడానికి సహాయపడుతుంది.

**సానుకూల ఆలోచనలను పెంచుతుంది**

రోజూ వ్యాయామం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తి మెరుగుపడి సానుకూల దృక్పథం పెరుగుతుంది.

రోజూ కొద్దిసేపు వ్యాయామం చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలికి వ్యాయామం ఒక ముఖ్యమైన భాగం. కాబట్టి రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని తప్పనిసరిగా భాగం చేసుకోవడం మంచిది.

## రోజూ 5 నిమిషాలు.. ఈ వ్యాయామం చేస్తే ఫిట్‌గా ఉండొచ్చు!

**జంపింగ్ జాక్స్**

మొదట 45 సెకన్ల పాటు జంపింగ్ జాక్స్ చేయాలి. ఇది శరీరాన్ని వార్మప్ చేయడంలో సహాయపడుతుంది. గుండె, ఊపిరితిత్తులు, కండరాలు చురుకుగా పనిచేసేలా చేస్తుంది. శరీరమంతా కదలికలోకి రావడానికి ఇది మంచి వ్యాయామం.

**స్క్వాట్స్**

తర్వాత 45 సెకన్ల పాటు స్క్వాట్స్ చేయాలి. ఇవి తొడలు, తుంటి కండరాలను బలపరుస్తాయి. అలాగే పొట్ట, నడుము భాగంలోని కండరాల శక్తిని పెంచుతాయి. శరీర సమతుల్యత, సహనాన్ని మెరుగుపరుస్తాయి.

**పుష్-అప్స్**

45 సెకన్ల పాటు పుష్-అప్స్ చేయాలి. ఇవి ఛాతీ, భుజాలు, చేతులు, కోర్ కండరాలను బలపరుస్తాయి. శరీర బరువునే ఉపయోగించి చేసే ఈ వ్యాయామం కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది.

**మౌంటైన్ క్లైంబర్స్**

పొట్ట కొవ్వు తగ్గించడంలో, శరీరాన్ని చురుకుగా ఉంచడంలో మౌంటెన్ క్లైంబర్స్ ఉపయోగపడతాయి. 45 సెకన్ల పాటు ఈ



వ్యాయామం చేస్తే గుండె వేగం పెరిగి క్యాలరీలు ఎక్కువగా ఖర్చవుతాయి.

**ప్లాంక్**

చివరిగా 45 సెకన్ల పాటు ప్లాంక్ చేయాలి. ఇది పొట్ట, నడుము, భుజాల కండరాలను బలపరుస్తుంది. శరీర స్థిరత్వాన్ని పెంచి, సరైన భంగిమను కాపాడటానికి సహాయపడుతుంది.

**ప్రయోజనాలు**

కేవలం 5 నిమిషాల పాటు ఈ వ్యాయామాలు చేసినా శరీరంలోని ప్రధాన కండర సమూహాలు చురుకుగా పనిచేస్తాయి. రోజువారీ శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక దృఢత్వం మెరుగుపడి, ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. కాబట్టి సమయం తక్కువగా ఉన్నవారు కూడా రోజూ ఈ 5 నిమిషాల వ్యాయామాన్ని అలవాటు చేసుకోవచ్చు.

# వ్యాయామానికి ముందు వార్మప్ తప్పనిసరి.. ఎందుకంటే!




ఇంటర్నెట్ డెస్క్: ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. అయితే చాలా మంది వ్యాయామం చేసే ముందు వార్మప్‌చేయడాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కాని వ్యాయామానికి ముందు శరీరాన్ని వార్మప్ చేయడం వల్ల శరీరం వ్యాయామానికి సిద్ధమవుతుంది. దీంతో వ్యాయామ ఫలితాలు మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు.

## వార్మప్ ఎందుకు చేయాలి?

ఎలా అయితే వాహనాన్ని స్టార్ట్ చేసిన వెంటనే వేగంగా నడపకుండా కొంతసేపు ఇంజిన్‌ను వేడెక్కిస్తామో, అలాగే వ్యాయామానికి ముందు కూడా శరీరాన్ని క్రమంగా సిద్ధం చేయాలి. వార్మప్ చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది, కండరాలకు రక్తప్రసరణ మెరుగుపుతుంది. దీంతో శరీరం వ్యాయామాన్ని సులభంగా తట్టుకోగలుగుతుంది.



## వార్మప్ అంటే ఏమిటీ?

- వార్మప్ అనేది వ్యాయామానికి ముందు చేసే తేలికపాటి శారీరక కదలికలు లేదా స్ట్రెచింగ్ వ్యాయామాలు. సాధారణంగా 5 నుంచి 10 నిమిషాల పాటు జాగింగ్, జంపింగ్ జాక్స్, ఆర్మ్ స్వింగ్స్, స్ట్రెచింగ్ వంటి వ్యాయామాలు చేయడం ద్వారా శరీరాన్ని వ్యాయామానికి సిద్ధం చేస్తారు.

5 - 10 నిమిషాలు

## వార్మప్ చేయకుండా వ్యాయామం చేస్తే ఏమివుతుంది?

వార్మప్ లేకుండా నేరుగా కఠినమైన వ్యాయామాలు చేస్తే కండరాలపై ఒక్కసారిగా ఒత్తిడి పడుతుంది. దీంతో కండరాల నొప్పులు, కండరాలు పట్టేయడం, గాయాలు అయ్యే ప్రమాదం పెరుగుతుంది. అందుకే వ్యాయామానికి ముందు తప్పనిసరిగా వార్మప్ చేయాలని ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు.



## వార్మప్ వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు

- శరీరం ముందుగానే సిద్ధమపడంతో వ్యాయామాన్ని ఎక్కువసేపు, మరింత సమర్థవంతంగా చేయగలుగుతారు.
- కండరాలు, కీళ్లు మరింత చురుకుగా మారి కదలికలు సులభమవుతాయి.
- వార్మప్ శరీరాన్నే కాదు, మనసును కూడా వ్యాయామానికి సిద్ధం చేస్తుంది. దీంతో దృష్టి కేంద్రీకరణ పెరిగి మెరుగైన ఫలితాలు పొందవచ్చు.

## వార్మప్ ఉదాహరణలు




**వ్యాయామం ఎంత ముఖ్యమో, దానికి ముందు వార్మప్ చేయడం కూడా అంతే ముఖ్యం.**

కేవలం 5 నుంచి 10 నిమిషాలు వార్మప్ చేయడం ద్వారా గాయాల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చడంతో పాటు వ్యాయామం నుంచి మరింత మంచి ఫలితాలు పొందవచ్చు. కాబట్టి ప్రతి వ్యాయామానికి ముందు వార్మప్‌ను అలవాటుగా మార్చుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

Fit Body Healthy Life

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం


# విద్యుత్ ఉత్పత్తితోపాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి పెట్టాలి

**ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16: ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం అని, విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి పెట్టాలని, ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన సీఐఐ- ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,
ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని, సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహం ఉండాలని డిప్యూటీ సీఎం అన్నారు.
మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని, స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు. పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరం అన్నారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత అని డిప్యూటీ సీఎం అన్నారు. ఒక పరిశ్రమలో విజయవంతమైన సాంకేతికతను వందలాది పరిశ్రమలకు విస్తరించాలని, భారత్‌లో మంచి పైలట్ ప్రాజెక్టులకు కొరత లేదు. విజయవంతమైన ప్రయోగాలను వేగంగా విస్తరించడమే సవాల్
?పునరుత్పాదక ఇంధనం, విద్యుదీకరణ, డిజిటలైజేషన్‌తో ఇంధన సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఏఐతో విద్యుత్ వృథాను గుర్తించి వినియోగాన్ని మరింత సమర్థవంతం చేయాలని సూచించారు. భవిష్యత్తులో కర్మాగారాలు కేవలం విద్యుత్ వినియోగదారులు కాకుండా విద్యుత్ వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలన్నారు.
ఇంధన సామర్థ్యాన్ని ఏడాదికి ఒకసారి చేసే ఆడిట్‌గా కాకుండా నిరంతర నిర్వహణ ప్రక్రియగా మార్చాలన్నారు. విజయవంతమైన ఇంధన సామర్థ్య విధానాలను ఇతర సంస్థలతో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థలు కలిసి పనిచేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. వాణిజ్యపరంగా విజయవంతమైన సాంకేతికతలు కొన్ని పెద్ద సంస్థలకే పరిమితం కాకూడదన్నారు. స్థిరమైన అభివృద్ధికి ఇంధన సామర్థ్యమే అత్యంత ఆచరణాత్మక మార్గంఅని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా అన్ని రంగాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నాం వివరించారు. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమలు, పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలి
ఈ ఏడాది డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.
ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని
రైజింగ్'లో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు'..

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు**
**అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు**
**పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ**
**గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు**
**22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి**
**47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16; మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు తన మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని హరీశ్‌రావును ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు.
గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని మాజీమంత్రి,





హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16: ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం అమీర్ పేట డివిజన్ లోని ఐఖ రోడ్డులో గల ఆశ్రయ్ కాలనీలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2014 లో తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాతే సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ పైప్ లైన్ పనుల అభివృద్ధి, నూతన లైన్ ల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు కోట్లాది రూపాయల వ్యయంతో చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను కూడా తాను వచ్చిన తర్వాత పరిష్కారం అయ్యాయని వివరించారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి లో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ కార్యకలాపాలతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఈ విషయమై పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, టౌన్ ప్లానింగ్ ^ాజూ రమేష్, +ఎవీజ ^ాజు జమీర్, వాటర్ వర్క్స ^ాజు మౌనిక, ఎలెక్ట్రికల్ ^ాజు మౌనిక, శానిటేషన్ ఐజు వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్ గౌడ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, గుడిగే శ్రీనివాస్ యాదవ్, సుమిత్ సింగ్, గోపిలాల్ చౌహన్, గులాబ్ సింగ్, ఉత్తమ్ సింగ్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.

# హిందూ సాంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగలలో వినాయక చవితి ఒకటి అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.



హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 16: హిందూ సాంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగలలో వినాయక చవితి ఒకటి అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రులలో భాగంగా మంగళవారం రాత్రి రాంగోపాల్ పేట డివిజన్ లోని ఓల్డ్ బోయిగూడలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుడిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పని చేపట్టిన ఎలాంటి ఆటంకాలు కలగవద్దని వినాయకుడికి మొదటి పూజ నిర్వహించడం హిందూ సాంప్రదాయం అని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు భజనలు, పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉంటుందని చెప్పారు. శాంతియుత వాతావరణం లో పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు అరుణ్ భట్, మనోజ్, సూరి, అస్లాం, రవి, ప్రకాష్, శ్రవణ్, సునీల్, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.



**మోండా డివిజన్...**
గణేష్ నవరాత్రుల సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాత్రి మోండా డివిజన్ లో గణేష్ మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ముందుగా గ్యాస్ మండి ఆదయ్య నగర్ లో ప్రతిష్ఠించిన గణ నాధుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, రాములు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

**రకారా బస్తీలో...**
రకారా బస్తీలో అశోక్ వ్యాయామశాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణ నాధుడిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాత్రి దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రవి, చంద్రకాంత్, ప్రేమ్ సాగర్, మల్లిఖార్జున్, బి ఆర్ ఎస్ నాయకులు కొండాపురం మహేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# ముషీరాబాద్ ఎంఆర్వో కార్యాలయంలో బౌధనగర్ డివిజన్ తరుపున వినతి పత్రం...





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 16: తెలంగాణ చరిత్రలో మరువలేని మహోన్నతమైన రోజు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలు, జమీందారీ--జాగీర్దారీ దోపిడీ నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైన చారిత్రక సందర్భానికి ఈ రోజు ప్రతీక.
ఈ విమోచన కోసం అనేకమంది రైతులు, మహిళలు, యువకులు, సామాన్య ప్రజలు పోరాడి ప్రాణత్యాగాలు చేశారు. భారత ఐక్యత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన రాజకీయ సంకల్పం, భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో ఈ చారిత్రక పరిణామంలో కీలక పాత్ర పోషించాయి.
ఈ చరిత్రను భావితరాలకు అందించడం కేవలం రాజకీయ అంశం కాదు --- తెలంగాణ చరిత్రను పరిరక్షించడం, అమరవీరుల త్యాగాన్ని గౌరవించడం, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడం.
ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తరపున "తెలంగాణ సప్త సంకల్పాలు" మీ దృష్టికి తీసుకువస్తున్నాము.
మీ...
పి సాయి ప్రసాద్ గౌడ్ బీజేపీ
అధ్యక్షులు బౌధనగర్ డివిజన్
సికింద్రాబాద్ అసెంబ్లీ

# సాంస్కృతిక రంగ చరిత్రలో సెప్టెంబర్ 16వ తేదీ చరిత్రలో నిలిచి పోతుందని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డా.కె.వి.రమణాచారి ఉద్ఘాటించారు.



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 16: మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళారులను ఏక తాటిపైకి తెచ్చి 1991 సెప్టెంబర్ 16వ తేదీన రవీంద్ర భారతిలో మాయా వినోదం పేరుతో రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన కార్యాలయంలో ఈ 16వ బుధవారం మధ్యాహ్నం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆనంద లహరి, ఊయల కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డ్ గ్రహీత చొక్కాపు వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముప్పై ఐదు సంవత్సరాల క్రితం డా.కె.వి.రమణాచారి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గా ఉన్నప్పుడు మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ రంగాల వారిని కలిపి నిర్వహించిన అనంతరం 35 సంవత్సరాలుగా సదరు అనవాయితీ కొనసాగటం అద్భుతమని చొక్కాపు వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మూడు రంగాలకు చెందిన సీనియర్ కళాకారులు సినీ నటులు జెన్నీ, మైమ్ కళాధర్, మిమిక్రీ మల్లం రమేష్, మ్యాజిక్ రఘుబాబు, రామడుగు వసంత్, మనోజ్ కుమార్ , భవిరి శివ, నటులు జబర్దస్త్ రాకేష్ , రాము, అశోక్ , రాంబాబు, క్రాంతికార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల నుంచి హాజరైన త్రీ ఎం కళాకారులను డా.రమణాచారి సత్కరించారు. తొలుత మల్లం రమేష్ స్వాగతం పలికారు. రామడుగు వసంత్, భవిరి శివ లకు ప్రత్యేక పురస్కారం అందజేశారు. డా.నేరెళ్ళ వేణుమాధవ్, డా.బి.వి.పట్టాభిరామ్ సేవలను ప్రస్తుతించుకున్నారు. ప్రతీ ఏటా సెప్టెంబరు16 వ తేదీని త్రీ ఎం దినోత్సవంగా పరిగణించాలని సమావేశం తీర్మానించింది.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**చిన అమిరం గ్రామంలో అండర్ గ్రౌండ్ సీసీ డ్రైన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో అండర్ గ్రౌండ్ సీసీ డ్రైన్ కు బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సుమారు రూ 35 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నామని, ఈ గ్రామంలో ఇటీవలే సుమారు రూ 5 కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని, ఆదర్శ గ్రామంగా చిన అమిరం గ్రామం అవార్డు

# త్యాగరాయ గానసభలో 'నామ్ గుమ్ జాయేగా...' సంగీత విభావరి

**సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఆల్ టైమ్ బాలీవుడ్ హిట్స్**
**పలువురు గాయకులతో ఆరు గంటల సంగీత కార్యక్రమం**




**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 'ఆల్ టైమ్ బాలీవుడ్ హిట్స్ -- నామ్ గుమ్ జాయేగా...' పేరుతో ప్రత్యేక సంగీత విభావరిని బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా వెంకట దీక్షితులు కళావేదికపై మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

పాతతరం నుంచి సంగీతాభిమానులను అలరించిన సుప్రసిద్ధ బాలీవుడ్ గీతాలను పలువురు గాయకులు తమ గానంతో ప్రేక్షకులకు వినిపించనున్నారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్, ఎల్. రవి, నాగేందర్, కమలేష్ దేశాయ్, రామకృష్ణ, శ్రీనివాస్ గుడూరి, క్రిస్టోఫర్, రాము బెలే, శశికాంత్ కాయతి, అనంత జ్యోతి, నమ్రత శర్మ, శృతి కయల్, అనూష జి., సోనాలి, మార్గరెట్ సిక్వేరా, పూజా మహేంద్ర తదితర గాయకులు పాల్గొననున్నారు.

సుబ్బు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకుడు, గాయకుడు రామ సుబ్రహ్మణ్యం శ్రీధరం ఆధ్వర్యంలో ఈ సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయన కిషోర్ కుమార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో పాటు పలు సంగీత పురస్కారాలను అందుకున్నారని పేర్కొన్నారు. అకాడమీ అధ్యక్షురాలు ఎస్. ప్రసన్న లక్ష్మి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

సంగీత ప్రియులందరికీ ప్రవేశం ఉచితం అని నిర్వాహకులు తెలిపారు. బాలీవుడ్ సంగీతంలోని చిరస్మరణీయ గీతాలను ఒకే వేదికపై ఆస్వాదించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని త్రైనెట్ లైవ్ టీవీతో పాటు సంబంధిత ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు.

# త్యాగరాయ గానసభలో 'మ్యూజికల్ నైట్'

**త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత విభావరి**
**పలువురు ప్రముఖ గాయకుల గానంతో అలరించిన కార్యక్రమం**




**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 'మ్యూజికల్ నైట్ -- సీజన్ 114' కార్యక్రమాన్ని బుధవారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా సుబ్బారావు కళావేదికపై నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ సంగీత విభావరిలో పలువురు గాయకులు తమ గానంతో సంగీతాభిమానులను అలరించారు.

కార్యక్రమానికి డా. ఎల్.ఎన్.వై. మురళీధరుడు, కె. భిక్షప గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ వడ్లకొండ వెంకట్రావు అధ్యక్షత వహించగా, సీనియర్ గాయకులు కె. హనుమంతరావు, సుబ్బి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌరవ అతిథులుగా డా. ఎం. రాంబాబు, ఎం. విజయరామ్ రాజు తదితరులు హాజరయ్యారు. గాయకులు వెంకట్ రావు, డా. అరుణ జ్యోతి, ఎ. సరస్వతి, వల్లి కార్తికేయి, రాగ రేఖ, వెంకట లక్ష్మి, జ్యోతి తదితరులు వివిధ గీతాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, విజయవాడకు చెందిన పి. పద్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉష మల్లాది కరావోకే సహకారంతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది.

త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీతం, కళల ప్రోత్సాహానికి నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. రాజా రామన్న మాట్లాడుతూ, కళాకారులకు వేదిక కల్పించడం, ప్రతిభను ప్రోత్సహించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# ANR 102వ జయంతి సందర్భంగా 'ఓ... చామంతి ఏమిటే ఈ వింత...'

**మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి**
**త్యాగరాయ గానసభలో సంగీత ప్రియులను అలరించనున్న గాయకులు**




**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతిని పురస్కరించుకుని మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'ఓ... చామంతి ఏమిటే ఈ వింత...' పేరుతో ప్రత్యేక సినీ సంగీత విభావరి--85 కార్యక్రమాన్ని బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.

చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ వేదికగా సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం కొనసాగనుంది. మల్లెల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షురాలు, గాయని శ్రీమతి మల్లెల వసుంధర సమర్పణలో ఈ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లోని చిరస్మరణీయ గీతాలతో పాటు తెలుగు సినీ సంగీతంలోని పలు మధురమైన పాటలను గాయకులు ఆలపించనున్నారని పేర్కొన్నారు. సీనియర్ కళాకారులు, గాయకులు, సంగీతాభిమానులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని ఏఎన్నార్ సినీ ప్రస్థానాన్ని, ఆయన కళాసేవలను స్మరించనున్నారు.

తెలుగు చలనచిత్ర రంగానికి అక్కినేని నాగేశ్వరరావు అందించిన విశిష్ట సేవలను నేటితరానికి పరిచయం చేయడంతో పాటు పాతతరం సినీ సంగీత మాధుర్యాన్ని ప్రేక్షకులకు మరోసారి అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

అందరికీ ఆహ్వానం పలుకుతూ సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్లెల కల్చరల్ అసోసియేషన్ కోరింది. కార్యక్రమాన్ని త్రైనెట్ లైవ్ టీవీ సహా ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

# (టీం టైటర్స్ ) ఆధ్వర్యంలో గణేష్ ప్రతిష్ట( ప్రెసిడెంట్ రాజేష) ( వైస్ ప్రెసిడెంట్ సంపత్ )కార్యక్రమంలో పాల్గొన్నారు

**సికింద్రాబాద్ ట్రైన్ నైట్ న్యూస్**
**సెప్టెంబర్ 16/09/2026**
వీరాంజనేయ స్వామి దేవస్థానం ఎదురుగా తన స్నేహితులు ప్రధాన కార్యాలయంలో వినాయకుడి'ని ప్రతిష్ఠించి, కలిసి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ పూజల్లో పాల్గొని, ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోయి సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు.

అందరూ సమిష్టిగా, ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్న ఈ పండుగ.. ఆత్మీయ అనుబంధాన్ని మరింతగా



పెంపొందించింది.

ఈ పూజలో కార్యక్రమంలో రాకెలా రాజేష్ , వడ్లకొండ సంపత్ , హనుమంతరావు , సంతోష్ కుమార్ , శ్రీకాంత్ , పందుగల నరేష్ , కుంభం వేణు , ప్రశాంత్, పునీత్, హేమంత్ , రాజ్ , కార్తికేయ గారు ఇతర ఇతర టీం టైటాన్స్ కుటుంబ సభ్యులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఫైవ్ ఇయర్స్ సెలబ్రేషన్ కారణంగా టీం టైటిల్స్ లక్కీ డ్రా నిర్వహించబడింది

## బిసి కాలనీలో గణపతి పూజ నిర్వహించిన సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంత్ గౌడ్



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు16(త్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామ పంచాయతీ బుధవారం రోజు గ్రామంలోని బిసి కాలనీలో గణపతి పూజలో పాల్గొన్న సర్పంచ్ కట్టేకోల సుశీల-హనుమంత్ గౌడ్,దేవస్థాన కమిటీ చైర్మన్ మురారిసెట్టి సురేష్-నీరోజా గుప్త,కట్టేకోల రమాదేవి-రమేష్ గౌడ్ దంపతులు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖఃసంతోషలతో ఉండాలని, మంచి వర్షాలు పడాలని, పాడిపంటలుతో వర్ధిల్లాలనీ, సస్యశ్యామలంగా మా కొరటికల్ గ్రామ మరియు మండల ప్రజలు ఉండాలని గణనాథుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి ఆరుగురు మృతి

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామ శివారులోని శిరీష అనాథాశ్రమం విద్యార్థులు 6 మంది దుర్మరణం పాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది వినాయక నిమజ్జనానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# రక్తదాన శిబిరం



**హైదారాబాద్, త్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 16:**
హైదరాబాద్ సిటీ సివిల్కోర్టు బార్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకాందపురం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిధర్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరంను ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈ. సతీష్ బాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో దీపక్ బట్టాచార్జి, అధ్యక్షుడు నారాయణ రావు,ఉపాధ్యక్షుడు భూపేష్ వర్ధన్, ప్రతీమ జైస్వాల్, సంయుక్త కార్యదర్శి నాగలక్ష్మి, లైబ్రేరియన్ బాను చందర్, మీనాక్షి, దీపక్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి సన్నిధిలో సోమేశ్ జన్మదిన వేడుకలు



నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: హాలియా క్లబ్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ గణపతి యూత్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సముద్రాల సోమేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా హాలియా క్లబ్ సభ్యులు, మిత్రులు కలిసి సోమేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గణపతి సన్నిధిలో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.
సోమేశ్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హాలియా క్లబ్ సభ్యులు, శ్రీలక్ష్మీ గణపతి యూత్ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136